ANDHRA JYOTI Vijayawada, Regd, No. H 543 ఉదయం 122012 ★★ Telephone 1343

చందా రేట్లు

	వసూలు ద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై
ఒక మాసానికి	3.25	3.75
మూడు మాసాలకు	9.50	11.25
ఆరు మాసాలకు	19.00	22.50
సంవత్సరానికి	38.00	45.00

పబ్లిక్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ఫర్లాంగు లోతుగల బావి

జయపుర్, మే 13— ఇండియా మొత్తంలో లోతైన బావి రాజస్థాన్‌లోని ముర్దిసార్ అనే గ్రామంలో వున్నది. ఈ బావిలోతు 233 గజాలు. అంటే ఫర్లాంగుపైన పదమూడు గజాలు. దీనిలో ఎప్పుడూ నాలుగైదు అడుగుల లోతుకు మించి నీరు వుండదు.

సంపుటి 6 :: సంచిక 310 | విజయవాడ, మే 14, 1966 శనివారం | 6 పేజీలు :: 10 పైసలు

విజయవాడలో నాల్గవరోజున 9 చోట్ల అగ్ని ప్రమాదాలు

అధికారుల అప్రమత్తత ఫలితంగా ఎక్కడికక్కడ వెంట వెంటనే మంటల ఆర్పివేత



అగ్నిబాధ పీడితులైన ప్రజలు ఎక్కడ నీడ దొరికితే అక్కడ తలదాచుకుంటున్నారు. విజయవాడలో ఎండిపోయిన కాల్వగర్భంలో ప్రజలు సామానులతో వుంటున్న దృశ్యం

పెద్దఎత్తున సంఘ విద్రోహశక్తుల నిర్బంధం

ఒకవైపున అగ్నిభయం, మరొకవైపున నిప్పులు చెరుగుతున్న వడగాల్పుల కారణంగా ప్రజలలో తీవ్రాందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, మే 13 —

విజయవాడ పట్టణ జీవితం నేడు తెల్లవారేసరికి అగ్నిప్రమాదాల హెచ్చరికతో బాధితుల ఆక్రందనలతో ప్రారంభమైంది.

నేటి సాయంత్రానికి పలుప్రాంతాలలో తొమ్మిది చోట్ల అగ్నిప్రమాదాలు సంభవించాయి.

పోలీసులు సంఘ వ్యతిరేక శక్తులను అదుపులో పెట్టడానికి పెద్దఎత్తున అరెస్టులు చేశారు.

విజయవాడలో అగ్నిప్రమాదాలు ప్రారంభమై మూడు రోజులు గడచి నాల్గవరోజు ప్రవేశించడంతోనే చుట్టుగుంట అని పిలవబడే ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగినది.

దీనివిడచి ఎర్రిపేట, గవర్నరుపేట, కమ్మరిపాలెం ప్రాంతంలో వేరువేర చోట్ల అగ్నిప్రమాదాలు జరిగినవి.

ఒకదాని తరువాత ఒకటి వరుసలో ఏదో క్రమపద్ధతిలో జరిగినట్లు ప్రమాదాలు కన్పిస్తున్నవి.

ఉదయం వరిస్థితి పౌరులలో తీవ్ర భయోత్పాతానికి కారణమైనది.

విజయవాడలో శాంతిభద్రతల పరిరక్షణకు వటిపమైన దర్యాలు గైకొన్నారు అప్రమత్తతతో వ్యవహరిస్తున్నారు ముందుజాగ్రత్తకోసం పోలీసులు పెద్ద ఎత్తున సంఘవిద్రోహ శక్తులను అరెస్టుచేసినట్లు ఉన్నతాధికారి ఒకరు "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో అన్నారు.

మరికొన్ని అరెస్టులు జరిగే సూచనలు వున్నాయి.

అగ్నిప్రమాదాలపై పోలీసులు తీవ్రంగా దర్యాప్తుజరుపుతున్నారు. పెక్కుమందిని ప్రశ్నించి విచారిస్తున్నారు.

నేరపరిశోధనశాఖ సహాయంతో దర్యాప్తు జరుగుతున్నది.

డి. ఐ. జి. శ్రీ ఆర్, నారాయణస్వామి పర్యవేక్షణకింద బందోబస్తు చర్యలు తీవ్రంగా జరిగినవి.

విజయవాడ అసాధారణమైన రూపంలో కన్పిస్తున్నది. ఎక్కడ చూసినప్పటికి ఏదో మింగుకొస్తున్న మృత్యువునుంచి పారిపోతున్న శరణార్థులవలె వున్నారు. యుద్ధభూమిలో సంభీతులై పలాయనం చిత్తగిస్తున్నట్టు పౌరులలో కనిపిస్తున్నారు అని ఒక మేధావి వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు చురుకుగానే జరుగుతున్నవి జిల్లాకలెక్టర్ శ్రీ జయకర్ పి. జాన్సన్, సబ్‌కలెక్టర్ శ్రీ రాజాజి ఇతర రెవిన్యూ అధికారులు సహాయ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.

ఉచితంగా అగ్నిబాధితులకు యిస్తున్న బియ్యం కోసం మండుటెండలో మధ్యాహ్నం 12 గంటలకు కూడా పొడుగాటి క్యూలు వున్నాయి.

కొన్ని ప్రాంతాలలో ఈ బియ్యాన్ని కూడా అక్రమంగా తీసుకోవడానికి పెక్కుమంది ప్రయత్నించినట్టు వార్తలందినవి.

సహాయ కార్యక్రమాలను లోగడ నిర్వహించిన ప్రాతిపదికపై అగ్నిబాధితులకు వారి ఇళ్ళవద్దనే గుర్తింపుకార్డులపై యివ్వాలని శాసన సభ్యులు డాక్టర్ టి. వి. ఎస్ బలపతిరావు అధికారులకు సూచించారు.

శ్రీ బలపతిరావు అగ్నిప్రమాదాలు జరిగిన స్థలాలను చూసి వచ్చారు. రాష్ట్ర మంత్రులు, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ ఎం. ఆర్. అప్పారావు అగ్నిప్రమాదాలు జరిగిన ప్రదేశాలను చూసివచ్చారు.

ఒకవంక అగ్ని భయం, మరొక వంక

(మిగతా 4 వ పేజీలో)

పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ డిప్యూటీ లీడర్ పదవి

శ్రీ గోపాలరెడ్డి పోటీ లేకుండా ఎన్నిక కాగల అవకాశం

న్యూఢిల్లీ, మే 13— లోకసభనుంచి కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ డిప్యూటీ లీడర్ పదవికి నామినేషన్లు వేసిన నలుగురిలో ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్న ఫలితంగా రంగంలో మిగిలిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి పోటీలేకుండా ఎన్నికవుతారు.

పార్టీ డిప్యూటీ నాయకులుగా లోకసభనుంచి ఒకరు, రాజ్యసభనుంచి ఒకరు ఎన్నిక కావలసివున్నది.

పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యనిర్వాహకవర్గం పదవులకు పోటీచేస్తున్న అభ్యర్థుల నికరజాబితాను రేపు ప్రకటిస్తారు.

1966 ఏప్రిల్‌లో బీహార్‌లో కలరా వల్ల 35 మంది, మహారాష్ట్రలో 112 మంది మరణించినట్టు పార్టా పార్త.

నిప్పును అంటుకొనని గృహ నిర్మాణ సామగ్రి

అగ్నిప్రమాదాల నివారణకు అవసరమని శ్రీ కె. ఎల్. రావు, శ్రీ చెన్నారెడ్డిగార్ల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 13—

విజయవాడలో దాదాపు ప్రతి యేడాది జరుగుతున్నటువంటి అగ్నిప్రమాదాల నివారణకు నిప్పును నిరోధించే గడ్డిని తయారు చేయాలని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ స్టేట్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు సూచించారు.

ఢిల్లీనుంచి వచ్చినవెంటనే, డాక్టర్ కె.ఎల్.వారడం తానుమాత్రానని ఆయన అన్నారు. అట్టి సామగ్రి తయారుచేయవలసిందిగా అదే సమయంలో అక్కడవున్న ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ వి. రామకృష్ణమ్‌డాక్టర్ రావు సూచించారు.

అగ్నిప్రమాదాలవల్ల జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించడానికి డాక్టర్ కె.ఎల్. రావు రేపు విజయవాడ సందర్శిస్తారు.

రావు లేగంపేట విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పెక్కుచోట్ల అగ్నిప్రమాదాలు జరుగుతున్నందుకు డాక్టర్ రావు ఆందోళన వెలిబుచ్చారు.

పట్టణ ప్రాంతాలలో తాటాకుపాకలు వేయడానికి అనుమతించినప్పుడు అగ్నిప్రమాదాలను నిరోధించడానికి ఇతోధిక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు.

విజయవాడవంటి నగరాలలో అగ్నిమాపక దళాలను పెంచాలని, శాశ్వత ప్రాతిపదికపై వీటిసౌకర్యాలు కల్పించాలని డాక్టర్ రావు సూచించారు.

కొంతకాలంక్రితం తాను హైదరాబాద్ వెళ్ళినప్పుడు గృహ ప్రయోజనాలకోసం అగ్నిప్రమాదాలనుంచి రక్షణ కల్పించేరీతిని

శ్రీ చెన్నారెడ్డి వ్యాఖ్య

విజయవాడ, మే 13— గృహనిర్మాణ పథకంలో పూర్తి మార్పు రావాలని, అప్పుడే విజయవాడలో జరుగుతున్నటువంటి అగ్నిప్రమాదాల నివారణ సాధ్యపడగలదని రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

ఇండియా అవసరాలపట్ల అమెరికాలో సదవగాహన

వచ్చే అయిదేళ్ళలో అధిక సహాయావసరాన్ని వాషింగ్టన్ గుర్తించినదని లోకసభలో శ్రీ అశోకమెహతా ప్రకటన

న్యూఢిల్లీ, మే 13—

ఇండియాలో ప్రస్తుతపు ఉత్పాదకశక్తిని మరింత ఎక్కువగా ఉపయోగించుకొనడానికి, ఈ శక్తిని పెంపొందించడానికి వచ్చే అయిదేళ్ళలో లోగడకంటె ఎక్కువ సహాయం అవసరం కాగలదన్న విషయాన్ని అమెరికన్ ప్రభుత్వం, ప్రపంచబ్యాంకి కూడా గుర్తించినవని ప్లానింగ్ మంత్రి శ్రీ అశోకమెహతా నేడు లోకసభలో వెల్లడించారు.

వాషింగ్టన్, అట్లాంటాలలో తాను జరిపిన చర్చలు అత్యంతసంతృప్తికరంగా వున్నవన్న అభిప్రాయాన్ని శ్రీ మెహతా వ్యక్తం చేశారు. అమెరికా, కెనడాలలో వ్యక్తమైన భావం మనం చేపట్టిన స్వయం పోషకత్వ సాధన కృషిని మరింత ప్రోత్సాహంతో, దీక్షతో కొనసాగించడానికి ప్రోత్సహించేదిగా వున్నదని ఆయన అన్నారు.

చతుర్థ ప్రణాళికకు విదేశ సహాయం సమస్యపై తాను అమెరికాలో జరిపిన చర్చలపై నేడు చేసిన ప్రకటనలో శ్రీ మెహతా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

నిర్దుష్టమైన ప్రాతిపదికలతో ముడిపెట్టకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి మనం కోరిన ఋణంలో తగు భాగాన్ని రాను రానుకూర్చగలనని అమెరికా సూచించిందని కూడా శ్రీ మెహతా వెల్లడించారు.

ఈ సంవత్సరం ఇండియాకు అవసరమైన సహాయాన్ని ప్రపంచబ్యాంకి మదింపు వేసిన అనంతరం ఆ మదింపు ప్రాతిపదికగా తగు మొత్తాన్ని సమకూర్చడానికి అమెరికా చర్యలను గైకొంటుంది.

గత సెప్టెంబర్‌లో ఇండో-పాక్ యుద్ధానికు ముందు సహాయం నిమిత్తం ప్రతిపాదించిన పథకాలకు ఋణాలను సమకూర్చడానికి కూడా అమెరికా సుముఖతను వ్యక్తం చేసింది.

తనకు తోచిన పథంలో త్వరితగతిని ఇండియా ముందడుగు వేయడానికి అవసరం కాగల సహాయం పరిమాణం విషయంలో తాను జరిపిన చర్చలలో ఏకాభిప్రాయం కుదిరినట్టు శ్రీ మెహతా పేర్కొన్నారు.

అమెరికానుంచి ఏమేరకు సహాయం లభించగలదో శ్రీ మెహతా నిర్దిష్టంగా పేర్కొనలేదు.

చతుర్థ ప్రణాళికకు తుదిరూపు ఇచ్చిన అనంతరమే ఏమేరకు సహాయం అవసరం కాగలదన్న విషయం, ఏమేరకు సహాయాన్ని ఆశించవచ్చునన్న విషయం తేంగలదని శ్రీ మెహతా అన్నారు. చతుర్థ ప్రణాళిక సిద్ధంకాగానే దానిని సహాయక దేశాల సమావేశంలో పరిశీలింపజేయవలసిందిగా ప్రపంచ బ్యాంకిని కోరడం జరుగుతుందని, ఈ పరిశీలన ఈ సంవత్సరాంతానికి ముందుగానే జరుగగలదని శ్రీ మెహతా వివరించారు.

పెద్ద మొత్తాలలో లోగడకంటె ఎక్కువ ప్రమాణంలో సహాయం అవసరం కాగలదన్న విషయాన్ని అమెరికా, ప్రపంచ బ్యాంకి గుర్తించాయని శ్రీ మెహతా అన్నారు.

ఈ సంవత్సరం మనకు అవసరమైన పథకాలకు వాడుకోవడానికై అవసరం కాగల ఋణం విషయంలో సహాయక దేశాలతో సంప్రదించి. వారి అభిప్రాయాలను త్వరలో తెలియజేయడానికి ప్రపంచబ్యాంకి ప్రెసిడెంటు హామీఇచ్చినట్టు శ్రీ మెహతా పేర్కొన్నారు.

నిర్దిష్ట పథకాలకు ఋణాలను ఇచ్చే విషయంతోపాటు మనకు అవసరమైన విధంగా వాడుకునే మిత్రం ఋణాలను కోరుకునే అభ్యర్థులను కూడా పరిశీలించగలమని ప్రపంచబ్యాంకి హామీఇచ్చినట్టు శ్రీమెహతా వివరించారు.

ఐదిత్ మృతి

సుహార్తో ధ్రువీకరణ

జకర్తా, మే 13— ఇండోనీసియా కమ్యూనిస్టు పార్టీ మాజీ అధ్యక్షుడు డి. ఎన్. ఐదిత్ మరణించినట్టు ప్రధాన సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ సుహార్తో ధ్రువీకరించారు.

ఐదిత్ మృతిని ఇప్పుడు ప్రజలకు తెలియజేయవచ్చునని మధ్యజావా సైనికాధికారి డానిల్‌హుల్ బ్రిగేడ్ జనరల్ సుహార్తో చెప్పినట్టు కాథలిక్ దినపత్రిక "కొంపాస్" నేడు పేర్కొన్నది.

గత అక్టోబరులో కమ్యూనిస్టు తిరుగుబాటు విఫలమైన తర్వాత మధ్యజావాలో ఐదిత్ జాడ తెలియలేదు. ఆయన చనిపోయినట్టు అప్పుడే వార్తలు వచ్చాయి.

రాష్ట్రానికి అదనపు రైల్వే సౌకర్యాలు

వాల్తేరు-ఢిల్లీ, బొంబాయి-విజయవాడ రైళ్ళు కొత్తగా ప్రవేశపెట్టాలని సూచన

హైదరాబాద్-విజయవాడలమధ్య డీసెల్ ఇంజన్లు వేయాలని పార్లమెంటరీ సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, మే 13—

విజయవాడ-బొంబాయిల మధ్య, వాల్తేరు నుంచి కిట్నీ, అలహాబాద్‌ల మీదుగా ఢిల్లీకి కొత్తగా రైళ్ళు ప్రవేశపెట్టాలని, హైదరాబాద్, కాజీపేట, విజయవాడలమధ్య నడిచే అన్ని రైళ్ళకు డీసెల్ ఇంజన్లు వేయాలని పార్లమెంటులో రైల్వే మంత్రిత్వ శాఖ సంప్రతింపుల సంఘం సమావేశం ప్రభుత్వానికి సూచించింది.

లక్నో, మద్రాసుల మధ్య, లక్నో-లని కోరాడు, బొంబాయి, పూనాల మధ్య బొంబాయిలమధ్య సరాసరి రైళ్ల ప్రవేశ తాజ్ ఎక్స్‌ప్రెస్ వంటివి ప్రవేశపెట్టాలని పెట్టాలని కూడా సూచించారు.

లక్నోనుంచి బొంబాయి,మద్రాసులైన్లలో సరాసరి ప్రయాణంచేయడానికి ప్రవేశపెట్టిన బోగీలు ప్రయాణికుల అవసరాలకు చాలడం లేదని పేర్కొన్నారు.

లక్నోనుంచి కాన్పూర్‌కు సాయంత్రం వేళ ఒక పాస్టుట్రైలును, రూన్సీ-కాన్పూర్‌ల మధ్య మరొక రైలును కొత్తగా ప్రవేశపెట్టాలని సూచించారు. ఢిల్లీ, బొంబాయిల మధ్య సెంట్రల్ రైల్వేలో మరొక రైలు వేయాలన్నారు. హైదరాబాద్, నాసిక్, మన్మాడ్ స్టేషన్లలో రిఫ్రెషింగ్‌రూమ్ సౌకర్యాలు కలిగించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో నీటికొరత వున్నచోట్ల రైల్వే శాఖవారు మంచినీటి సౌకర్యాలు కలిగించాలని కొంతమంది సభ్యులు సూచించారు.

లోకంతీరు



"నాకు పవర్ కావాలి ఎప్పుడూ పవర్లో వుండాలి, పవరంటే నాకు బాలాయిష్టం!"

అదే

సువాసనలూ, రుచులూ పూర్తిగా కాని పక్షంలో, మీ సంతృప్తి కొరకు మేలైన పద్ధతులూ పొగాకులు నిపుణతలో మిశ్రమంచబడినవి.

చిట్టచివరి వరకూ మంచిది!

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

GTC GOLDEN TOBACCO COMPANY PRIVATE LTD.

RN(P)-652 TEL Greens' Advtg.

1966 మే 14 శనివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
వైశాఖ బహుళ నవమి
నవమి : ఉ॥ 8.21 శతభిషం: సా॥ 1.26
వర్జ్యం: సా॥ 8.34 నుంచి 10.21 వరకు

1966 మే 15 ఆదివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
వైశాఖ బహుళ దశమి
దశమి : సా॥ 10.37 పూర్వాభాద్ర: సా॥ 4.12
వర్జ్యం: రా॥ 2.48 నుంచి 4.34 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

కుంటి సాకులు

పాపం, ఇటీవల జరిగిన ఇండో—పాక్ సంఘర్షణ ఫలితంగా కరాచీకి కీలకమైన ఆయుధాల సరఫరాను నిలిపివేయవలసి వచ్చినందుకు అమెరికన్ సైనికాధికారులు గిజగిజలాడిపోతున్నారు. జనవరి, పాకిస్తాన్ వారి "మానసపుత్రిక". అక్కడ అధికారంలో వున్నది ఒక సైనికాధికారి. అందువల్ల, అమెరికా సైనిక తంత్ర ప్రధాన కార్యాలయం సానుభూతి (దీన్నే "పెంటగన్" అంటారు) మొదటి నుంచి పాకిస్తాన్ వైపే వుంటూ వచ్చింది.

ఇండో-పాక్ సంఘర్షణ ముగిసింది కాబట్టి, ఇప్పుడు పాకిస్తాన్‌కు ఏదోవిధంగా తిరిగి ఆయుధాల సరఫరాను ప్రారంభించాలని వారు తాపత్రయపడుతున్నారు. కాని, తమ దేశం సహాయంవల్లనే పాకిస్తాన్‌కు కాళ్ళువచ్చి, ఇండియాతో కయ్యానికి కాలు దువ్విందని నేడు అమెరికాలో పెక్కుమంది భావిస్తున్నారు. అమెరికా ఆయుధసహాయం లేకపోతే, ఇండియాపై పాకిస్తాన్ దాడిచేసి వుండేది కాదని ఇటీవల అమెరికన్ ప్రముఖుడు ప్రొఫెసర్, గాల్‌బ్రైత్, సెనెటర్ మోర్స్ ప్రభృతులు చేసిన ప్రకటనలే ఇందుకు నిదర్శనాలు.

అందువల్ల, ఇండో-పాక్ సంఘర్షణకు తమ ఆయుధసహాయంకాక, మరేదో కారణమని చూపించడం అమెరికన్ సైనికాధికారులకు అవసరమైనది. కనుకనే, అమెరికా రక్షణ మంత్రి మెక్‌నమారా మొన్న సెనెట్ కమిటీముందు సాక్ష్యమిస్తూ శతాబ్దాల తరబడి హిందూ ముస్లింల మధ్యగల విద్వేషభావమే ఈ సంఘర్షణకు కారణమని పేర్కొన్నాడు. ఇది కొత్తవిషయం కాదు— ఇండో-పాక్ సంఘర్షణ సమయంలో బ్రిటిష్, అమెరికన్ పత్రికలు ఇండియాపట్ల విద్వేషభావంతో వల్లించిన పాతపాటే.

గత సెప్టెంబర్‌లో మెక్‌నమారా ఇండియా వచ్చివుంటే, జాతి, మత, కుల వివక్ష లేకుండా భారతీయులందరు ఒక్కమాటపై—ఒక్కత్రాటిపై—నిలబడి పాక్ దురాక్రమణను ప్రతిఘటించిన విషయాన్ని కళ్ళారా చూచివుండేవాడు. అంతేకాదు—తాను భావిస్తున్నట్లు అది హిందూ—ముస్లిం సంఘర్షణ కాదని, తాము పాలుపోసి, పెంచి పెద్దచేసిన పాక్ సైనిక నియంతృత్వం శాంతి కాముకమైన పొరుగు రాజ్యంపై చేసిన దురాక్రమణ అని కూడా ఆయన తెలుసుకుని వుండేవాడు.

అది నియత్నాం సమస్య కానివ్వండి, ఇండో—పాక్ సంఘర్షణ కానివ్వండి—కళ్ళకు కొట్టవచ్చినట్లు కనిపించే వాస్తవాలను అమెరికా కానలేక పోతున్నది. కానవచ్చినా, కాన రానట్లే నటిస్తున్నది. ఇందువల్ల, "పెంటగన్" అధికారులు తమను తాము మోసగించుకొనవచ్చుగాని, ప్రపంచాన్ని మాత్రం మోసగించలేరు.

ఫ్రాన్సును పరిపాలించిన బోర్బన్ రాజులను గురించి ఒక సూక్తి వున్నది. వారు ఏ కొత్త విషయాన్ని నేర్చుకొనలేకపోయేవారట; ఏ పాత విషయాన్ని మరచిపోలేకపోయేవారట. ఈ సూక్తి నేటి అమెరికన్ పాలకులకు పూర్తిగా వర్తిస్తుందనడంలో సందేహమేమున్నది?

బాధితులకు సహాయం

విజయవాడ అగ్నిప్రమాదాలను స్వయంగా దర్యాప్తుచేయడానికి ముఖ్యమంత్రి పనున్నరెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, పోలీసుశాఖ ఉన్నతాధికారులు రావడం ముదావహం. బాధితులకు చేయనున్న సహాయం విశేషాలను మంత్రి ప్రకటించారు.

వారి ప్రకటనప్రకారం విజయవాడ అగ్నిప్రమాదాలలో మృతుల కుటుంబాలకు నూరేసి రూపాయలు, బాధితులైన ప్రభుత్వోద్యోగులకు మూడేసినెలల జీతం అడ్వాన్సు ఇవ్వడం జరుగుతుంది. కాలిపోయిన ఇళ్ళ యజమానులకు యాభై రూపాయలచొప్పున, అద్దెలకున్న కుటుంబాలు నష్టపోయిన సందర్భాలలో వారికికూడా యాభై రూపాయలచొప్పున ఇవ్వగలమని మంత్రి తెలిపారు. ఇది ముదావహమేగాని, ఇళ్ళు కాలిపోయిన యజమానులకు యాభయ్యేసి రూపాయలు ఏ మూలకు అనే ప్రశ్న వినవస్తున్నది. ప్రభుత్వం సందర్భోచితంగా మరికొంత ఉదారంగా సహాయం చేయడం అవసరం.

విజయవాడ ప్రమాదాలన్నీ యాదృచ్ఛికంగా వాటంతట అవే జరిగినట్లు అధికారుల అభిప్రాయమని రెవిన్యూ మంత్రి తెలియజేశారు. దీనిపై సమగ్రంగా, సావధానంగా దర్యాప్తు జరపకుండా ఇట్టి అభిప్రాయానికి రావడం సముచితమా అని ప్రశ్న. రెండు మూడు రోజులపాటు పరుసగా, పట్టణంలోని పెక్కుచోట్ల అగ్నిజ్వాలలు బయలుదేరడం యాదృచ్ఛికంగా జరుగుతుందా అనే సందేహం పొడలడంలేదు. అంతేకాదు; ప్రమాదాలకు గురిఅయిన స్థలాలలో మంత్రి పర్యటించి వెళ్ళిన అనంతరం కూడా కొన్ని కొన్ని ప్రాంతాలలో మంటలు లేవడం, కొన్ని గృహాలు కాలిపోవడం జరిగింది. వీటిలో కొన్ని సంఘటనలు అనుమానాస్పద పరిస్థితులలో జరిగాయికూడా. అందుచేత ఇంకా సమగ్రమైన దర్యాప్తు జరిపించడం అవసరం.

బాధితులకు సహాయం అందజేయడానికి అధికారులేమి, పుర ప్రముఖులేమి గైకొంటున్న చర్యలు, శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం గైకొన్న చర్యలు, ముఖ్యంగా పెక్కు ఇబ్బందులున్నప్పటికి అగ్ని వ్యాపించకుండా ఫైర్ సర్వీస్ విభాగం తీసుకుంటున్న శ్రద్ధ — ఇవన్నీ ప్రశంసనీయం.

విజయవాడలో అంతటి భారీ ప్రమాణంలో కాకపోయినా రాష్ట్రంలో మరి పెక్కుచోట్ల ఈ వేసవిలో చాలా అగ్నిప్రమాదాలు జరిగాయి; ఇంకా జరుగుతున్నాయి. వీటి ఫలితంగా వేలాదికి నిరాశ్రయం, లక్షలాది రూపాయల ఆస్తినష్టం సంభవిస్తున్నది. ఈ బాధితులను ఆదుకొనడం ప్రభుత్వం కనీసపు కర్తవ్యం. రెవిన్యూమంత్రి విజయవాడ సంఘటనల సందర్భంలో చెప్పినట్లు అవసరమైతే ప్రధాని నిధినుంచి కూడా సహాయాన్ని కోరి రాష్ట్రంలోని వివిధప్రాంతాలవారికి అందజేయాలి.

దేశాలమధ్య సహకారం

పదిహేడేళ్ళ ఆర్జెంటైన్ బాలికకు ప్రాణాపాయం తప్పించడానికి నాలుగు దేశాల వారు పరస్పరం సహకరించారట. ఎక్కడ చూసినా స్పర్థలు, వైషమ్యాలు తప్ప మరొకటి వినరాని ఈ రోజులలో ఈ వార్త ఎంత చల్లని కబురు!

ఆ బాలికకు కావలసిన ఔషధం మాస్కోలో తప్ప దొరకడట. దాని కోసం బోనస్ ఏరిస్‌లోని ఒక ఆస్పత్రి రేడియో ద్వారా ప్రసారంచేసిన విజ్ఞప్తిని ఇటలీలోని ఒక శ్రోత యాదృచ్ఛికంగా విన్నాడట. ఆతడు వెంటనే రోమ్‌ఇంటర్నేషనల్ ఎక్స్‌ఛేంజిద్వారా మాస్కోకు తెలియజేశాడట. మాస్కో వైద్యులు ఆ ఔషధాన్ని వెంటనే బ్రిటిష్ విమానంద్వారా ఆర్జెంటైనాకు ఉరికించారట. ఆ బాలికకు సకాలంలో వైద్యసహాయం అంది గండం గడిచి బయటపడింది.

ఇంత మందిలో ఏబిక్కరు ప్రాణమాలినా ఆ బాలికకు మృత్యువు తప్పేదికాదు. బోనస్ ఏరిస్ రేడియో విజ్ఞప్తిని ఇటలీలోని వ్యక్తి విని వుండకపోయినా, రోమ్‌నుంచి మాస్కోకు టెలిఫోన్ పిలుపు వెళ్ళకపోయినా, మాస్కో వైద్యులు బద్ధకించినా, బ్రిటిష్ విమాన సంస్థ సహకరించకపోయినా ఆపిల్ల బ్రతికేదికాదు. చివరకు అంతా సవ్యంగానే జరిగింది.

ఇదే ఏనూరేళ్ళ క్రిందటనో అయితే దేశాలమధ్య సుహృద్భావమున్నా, ఇట్టి సహకారం సాధ్యమయ్యేదికాదు. ఆధునిక వార్తాప్రసార సౌకర్యాలు, ప్రయాణసాధనాలవల్లనే ఇది సాధ్యపడుతున్నది. సాంకేతిక ప్రగతి, పరస్పర సుహృద్భావం ఈరెండే మానవాళికి ఆశాజ్యోతులని పై ఉదంతం నుంచి నేర్చుకోవాలి. ఈ రెండు అభించినపుడు ఆర్జెంటైన్ బాలికేకాదు, ప్రపంచ శాంతి సయితం భద్రంగా, సురక్షితంగా వుంటుంది.

ప్రపంచ రాజకీయాలు

అమెరికా గూఢచారిసంస్థ భయంకర చర్యలు

అమెరికా గూఢచారిసంస్థ (సి. ఐ ఏ) కార్యకలాపాలను గురించి మొన్న బయటపడిన విశేషాలు వామపక్షవాదులెవ్వరికీ ఆశ్చర్యం కలిగించవు. కాగా, ఆశ్చర్యకరమైన విషయమేమంటే వాటిని ఉపేక్షించేయడమే. ఇంతవరకు అందటికీ వున్న అనుమానాలనే అవి ధ్రువపరచాయి.

ఇటీవలజరిగిన కొన్ని పొరపాట్లవల్ల ఈ సంస్థకు సంబంధించిన కొన్ని లోపాలను అమెరికా ప్రభుత్వం అంగీకరించవలసి వచ్చింది. తత్ఫలితంగా "న్యూయార్క్ టైమ్స్" ఈ విషయాన్ని గురించి ప్రత్యేకమైన దర్యాప్తు జరిపించవలసి వచ్చింది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో గల అమెరికన్‌ల నుంచి విశేషమైన సమాచారాన్ని సేకరించడం జరిగింది.

ఈ సమాచారాన్ని "లండన్ టైమ్స్" కూడా ప్రచురించింది. ఏప్రిల్ ఆరవ వారంలో ఈసమాచారాన్ని ఆ పత్రిక నాలుగు రోజులు ప్రచురించింది.

ప్రపంచంలోని అన్ని ప్రాంతాల వ్యవహారాలలో అమెరికన్ గూఢచారి సంస్థ జోక్యం కల్పించుకుంటున్నట్లు ఈ సమాచారం తెలియచేస్తున్నది.

లోగడ అమెరికాపై రష్యా అనేక ఆరోపణలు చేసినా, వాటిని అమెరికా, దాని పాశ్చాత్య మిత్రరాజ్యాలు త్రోసిపుచ్చుతూవచ్చాయి. కాని "టైమ్స్" పత్రిక వెల్లడించిన విషయాలన్నిట్టి ఆ ఆరోపణలన్నీ నిజమని తేలింది.

1954 లో గ్వాటిమాలాలో అర్బెంజ్ ప్రభుత్వ పతనానికి, 1958 లో ఇరాన్‌లో ముసాడిక్ పతనానికి, 1961 లో క్యూబాపై దాడికి ఈ గూఢచారి సంస్థయే కారణమని "టైమ్స్" పత్రిక పేర్కొన్నది.

ఈ సంస్థ సాధించిన విజయాలను కూడా ఈపత్రిక పేర్కొన్నది. 1956-60 సంవత్సరాలలో అమెరికా యుద్ధ విమాన దళం అభివృద్ధికి ఈ సంస్థ కారణమని, ఫ్రాన్సిస్ పవర్స్ ద్వారా రష్యాలోని కీలక ప్రాంతాల ఫోటోలను తీయించడంలో కూడా ఈ సంస్థ కృతకృత్యమైనదని, తూర్పు బెర్లిన్‌లో ఒక సొరంగం త్రవ్వి, అక్కడి సోవియెట్ సైనిక ప్రధాన కార్యాలయంలోకి వెళ్ళే కేబుల్ వార్తలను సంగ్రహించడంలోను, స్టాలిన్ చర్యలను ఇండిస్తూ 1956లో సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ 20 వ మహాసభకు క్రుశ్చేవ్ సమర్పించిన నివేదిక పూర్తి పాఠాన్ని సంగ్రహించడంలోను ఈసంస్థ సఫలీకృతమైనట్టు వివరించబడింది.

తన ఏజెంట్లలో ఒకరిని ప్రెసిడెంట్ నాసర్ సలహాదార్లుగా నియమించడం, ఇండియా పంపిన వర్షప్రణాళికలలో వ్రేలుపెట్టడం, బ్రిటిష్ విదేశాంగ విధానాన్ని మార్చించడానికి ప్రయత్నించడం మొదలైనవి ఈసంస్థ చేసిన పనులలోకొన్ని.

ఈ సంస్థ ఏజెంట్లు వరకులుగాను, యాత్రికులుగాను, విద్యావేత్తలుగాను, విద్యార్థులుగాను, మిషనరీలుగాను ప్రపంచంలో సంచరిస్తూ వుంటారు. వీరిలో వీరికి పరస్పరం తామెవ్వరో తెలియదుకూడా.

మెసాచుసెట్స్ సాంకేతిక సంస్థ ఈ గూఢచారి సంస్థనిదుటతో నెలకొల్పబడింది. ఈ సి.ఐ.ఏ. తో తెగతెంపులు చేసుకున్నట్టు వారిప్పుడు ప్రకటించారు.

ఈ సంస్థనుగురించి ఇన్ని వివరాలు ప్రకటించిన న్యూయార్క్ "టైమ్స్" ఇదంతా జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే ఈ సంస్థ చేస్తున్నదని వ్రాసి, ఒక్క దెబ్బతో దాని దోషాలన్నింటిని పోగొట్టింది.

ఆ సుపత్రికి

కొంచెం నీరసంగా వుండడంవల్ల నేను ఆసుపత్రిలో చేరవలసివచ్చింది. మూడు నాలుగు రోజులు, మహాఅయితే వారం రోజులు ఆసుపత్రిలో వుండవలసివస్తుందని డాక్టరు ఆసుపయంగా చెప్పింది కాని, నా ప్రక్కనున్న ఇద్దరు, ముగ్గురు రోగులకు కూడా అలాగే చెప్పడం జరిగిందట. కాని, మూడు వారాలైనా వారికింత వరకు విముక్తిలేదు.

మూడు సంవత్సరాల క్రితం నేను ఈ ఆసుపత్రిలో వున్నప్పటికి, ఇప్పటికి చాలా తేడా వచ్చింది. ఇది మధ్య లండన్‌లో వున్న ఉత్తమమైన ఆసుపత్రి. మెడికల్ కాలేజీ విద్యార్థులు తమ ప్రొఫెసర్లతో ఇక్కడికి వచ్చి రోగులను చాలా జాగ్రత్తగా పరీక్ష చేస్తారు. ఇప్పుడు అంత జాగ్రత్తగా పరీక్షించడంలేదు.

ఇక్కడ రోగులకు ఆహారమిచ్చే పరిస్థితి కూడా బాగాలేదు. "లంచ్"లోను, "డిన్నర్"లోను నేను ఏమి తీసుకుంటానంటూ అందమైన ఒక నర్సువచ్చి నన్ను అడిగేసరికి నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. ఒకమంచి హోటల్‌లో వున్న అనుభూతి కలిగింది. కాని, ఇది ఎంతోసేపు వుండలేదు. భోజనం మాత్రం ఒక మామూలు బడాయిలో హోటలులోపెట్టే భోజనం ప్రమాణంలో కూడా లేదు. పాపం, బ్రిటన్ బలా ఇబ్బందులు పడుతున్నందుల్ల ఆసుపత్రులు ఖర్చు తగ్గించాలని ప్రభుత్వం ఆదేశించిందట!

విజయవాడ బహు విచిత్రమైన పట్టణం

ఇక్కడ ఏసమస్యకూడా ఉగ్రత రూపం దరించి, పరాకాష్ఠ నందుకోవలసిందేగాని అంతంత మాత్రంతో పోదు.

ఎండలుకాస్తే నిప్పులవర్షం; వర్షాలు కురిసినా నివారితమే. వేసవిలో ఎండలు కాయడం మొదలుపెడితే, ముఖ్యంగా రోహిణీకార్తెలో ఇక్కడ కావలసిందే. అందువల్లనే ఇది బెజవాడ కాదు "బ్లేక్" వాడ అని శ్రీధర్ కట్టమంచి రామలింగారెడ్డి అన్నారు.

ఇక, వర్షాలువడితే పట్టణం ఎరిస్థితి వేరే చెప్పనక్కరలేదు. ఏపాటి వర్షం కురిసినా అక్కడ రోడ్లపై నీళ్ళవుండవలసిందే. కొంచెం వర్షంకురిస్తే చాలు. వీధులన్నీ జలమయమై పోతాయి. ప్రజలకి ఒకవైతరణీ వచ్చి అయిపోతుంది. ఇక, మురుగు నీరు పోయేపనికి చాలా తక్కువ. అందువల్ల, వర్షాకాలంలో మురుగు గుంటలకు కొరతలేదు. వాటిని దోమల సంవర్ధక కేంద్రాలన్నా సరిపోతుంది. ఇతరచోట్ల దోమలకంటె ఇక్కడి దోమలకు తెలివితేటలుకూడా హెచ్చుగా వున్నట్టు కనిపిస్తుంది. మన దోమలు డిడిటికి కూడా జయప్రదంగా ఎదుర్కొని గలుగుతున్నవని కేంద్ర మంత్రిగావున్న శ్రీ కర్మార్కర్ యిచ్చిన యోగ్యతాపత్రం బహుశా విజయవాడ దోమలకు చక్కగా వర్తిస్తుంది వర్షాకాలంలో ఏ వీధిని చూడబోయినా ఒక మురుగునీటి కాల్వగా కనిపిస్తుంది. అందువల్లనే, ఆంధ్రరాష్ట్రం మొదటి గవర్నరుగా వున్నత్రివేది దీన్ని "మురికివాడ" అన్నాడు.

ఇక జూనాలు, దొంగతనాలు. వ్యభిచారాలసంగతి చెప్పనక్కరలేదు. ఇవి మూడు కాలాలలోను విచ్చలవిడిగా సాగిపోతూ వుంటాయి. ఈ మధ్య శ్రీ శరణ్జిత్ వంటి పోలీసు అధికారులు, శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్య వంటి అవతికార మేజిస్ట్రేటు కృషివల్ల ఇవికొంతవరకు తగ్గినవనుకోండి.

ఇక వేసంగివస్తే అరకతితో ప్రాణాలు పట్టుకొని బ్రతకవలసిందే. ఇంటి మీద ఇల్లు, మేడప్రక్కనే గడ్డివాము. పెంకుటింటి నరకనే పూరిల్లు. ఈ ఇండ్ల నిర్మాణానికి ఒక ప్లాను, పద్ధతిలేకు. ఒక ఇలు అంటుకుంటే ఆ వరస మైళ్ళదూరంవరకు వున్న ఇళ్ళన్నీ పోవలసిందే. ఈ లోగా ఎన్ని సైరన్ ఇంజన్లు వచ్చినా చేయగలిగింది వుండదు.

"కృష్ణలంక"

మొన్న ఏదో పత్రికలో కృష్ణలంకపేర "కష్టలంక" గా అచ్చు తప్పువచ్చింది కాని, అది నిజంగా "కష్టాల లంక"గా తయారైనది. ఇక్కడ ప్రతి ఏడు అగ్నిప్రమాదాలు జరుగుతూనే వుంటాయి.

ఇల్లు, వాకిలి, సర్వస్వం అగ్నిదేవునికి ప్రజలు అప్పంచి, బికారులై పోతారు. తిరిగి వానాకాలమొచ్చేసరికి కాలిపోయిన ఇంటినిట్టుకుంటారు. జూన్ మొదటివారం వెళ్ళేవరకు ఏ నిమిషాన అగ్నిదేవుడు తమపై అగ్రహించి విరుచుకు పడతాడోనని ప్రాణాలు పిడపిడచేసు మంటూ జీవిస్తారు.

జూన్ వెళ్ళిపోగానే, జూలై, ఆగస్టు నాలాలలో వరదలు వస్తాయి. తిరిగి కృష్ణలంకకు కష్టాలు ప్రారంభం. వేసంగిలో అగ్నిహోత్రుని ఆగ్రహమైతే, వానాకాలంలో వరుణదేవుని విలయతాండవం. కృష్ణవేణమ్మ పొంగులు వారుతూ, వరవస్తు త్రొక్కుతూ లంకపైన విరుచుకుపడుతుంది. వేసవిలో ఇళ్ళు కాలిపోతాయి. ఇప్పుడు వరదకు కూలిపోతాయి. తిరిగి కొంచెం గోడు, గొడ్డూ గోదా కృష్ణవేణమ్మకు సమర్పితం.

కృష్ణలంక వాసి తిరిగి కష్టాలపాలవుతాడు. పట్టణంలోవున్న ఏ పత్రంలోనో, వెబ్జైట్‌లో, బందువుల ఇటిలోనో తలదాచుకుంటాడు.

ఇలాచుమించు ప్రతి సంవత్సరం కృష్ణలంకకు ఈ అవస్థలు తప్పడంలేదు. ఇటీవలి సంవత్సరాల సంగతే చూడండి 1961 లో కృష్ణానదికి తీవ్రమైన వరదలు వచ్చాయి. ఎన్నో యిళ్ళు కాలిపోయాయి.

అతరువాత 1964 లో ఘోరమైన అగ్నిప్రమాదాలు జరిగాయి. అవికాగానే ఈ ఏడాదే తీవ్రమైన వరదలువచ్చాయి. ఇప్పుడు తిరిగి అగ్నిప్రమాదాలు. ఎంత టిమిగలవారైనా ఎన్నిసార్లు ఇళ్ళు కట్టుకుంటారు? ఎన్నిసార్లు ఎవరని సహాయం చేస్తారు? 1961 నుంచి లెక్కలనుచూస్తే, ఆ ఏడాదికాయేడాది అగ్నిప్రమాదాల సంఖ్య పెరుగుతున్నట్టు కనిపిస్తుంది. 1961లో ఫైర్‌స్టేషన్‌కు 181 "కాల్స్" రాగా, 1963 లో ఇది 223 కు పెరిగింది. 1964 లో ఇది 233 కు పెరిగింది. ఆ ఏడాదే విజయవాడలో ఘోరమైన అగ్ని ప్రమాదాలు జరిగాయి. విజయవాడ ప్రత్యేకత ఏమంటే, ఇక్కడ వానాకాలం, చలికాలాలలోకూడా అగ్నిప్రమాదాలు జరుగుతాయి!

విజయవాడలోవున్న ఫైర్ ఇంజన్లు స్థానికావసరాలకు బొత్తిగా సరిపోవు. 1942 లో అప్పటి పట్టణావసరాలకు సరిపడిన రీతిగా ఇప్పటి ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయబడింది. ఈ పాతిక సంవత్సరాలలో పట్టణం ఎంతగానో పెరిగిపోయింది. కాని, అగ్నిమాపక కేంద్రం మాత్రం ఇంకా 1942 లోనే వున్నది! కనీసం వేవిలోనైనా ఇక్కడ మరి మూడు అగ్నిమాపక దళాలను ఏర్పాటుచేస్తే, అగ్ని ప్రమాదాలను ఎదుర్కొనవచ్చు.

పోతే, ఇక్కడ మరొక విషయంవున్నది విజయవాడకు పరిసరాలలోగల ఉయ్యూరు, గన్నవరం, నూజివీడువంటి ముఖ్య కేంద్రాలలో ఫైర్ స్టేషన్‌లు లేకపోవడంవల్ల ఆ ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆ తాకిడికూడా విజయవాడ ఫైర్ స్టేషన్‌కు తగులుతున్నది. ఈ లోపాన్ని కూడా సాధ్యమైనంత త్వరలో తొలగించాలి.

కాల్చి పారవేసిన సిగరెట్లు, ఆర్పని పొయ్యిలు

కడచిన నాలుగైదు సంవత్సరాల అగ్నిప్రమాదాల వివరాలను పరిశీలిస్తే కాల్చిన సిగరెట్లను అజాగ్రత్తగా పారవేయడంవల్లను పొయ్యి సరిగా ఆర్పివేయకపోవడంవల్లను, అజాగ్రత్తగా వంటచేయడంవల్లను అగ్నిప్రమాదాలు పొయ్యగా జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

ఉదాహరణకు, 1964 వ సంవత్సరాన్నే తీసుకుంటే, మొత్తం జరిగిన 221 ప్రమాదాలలో విధ్వంసక చర్యలద్వారా 39 ప్రమాదాలు జరగగా, పొయ్యి సరిగా ఆర్పకపోవడంవల్ల 105 ప్రమాదాలు, కాల్చిన సిగరెట్లను అజాగ్రత్తగా పారవేయడంవల్ల 31 ప్రమాదాలు జరిగినట్టు తేలింది. 1962 లో కూడా పొయ్యి ప్రమాదాలు 97, సిగరెట్లు తెచ్చిన ముప్పు 66 సందర్భాలలోను అని తేలింది.

కాబట్టి వేసంగివెళ్ళే వరకు మునిసిపల్, పోలీసు వ్యాసులలో ప్రమాదాలను గురించి ప్రజలను హెచ్చరిస్తూ ప్రచారం జరగాలి

ఇవి ప్రజలకు తెలిసిన విషయాలే అయినప్పటికి, వాటిని పదేపదే వారిదృష్టికి తీసుకురావడంవల్ల కొంత ప్రయోజనం కలుగుతుంది.

సమస్యల పట్టణం

లోకసభనుంచి వాకౌట్

న్యూఢిల్లీ, మే 13 — అమెరికాలో తాను జరిపిన చర్చలపై ప్లానింగ్‌మంత్రి శ్రీ అశోక్ మెహతా నేడు ప్రకటన చేయడానికిముందు కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ చేశారు.

ఇండియాలో అమెరికన్ పెట్టుబడులకు గల అవకాశాలపై వాషింగ్టన్‌లో శ్రీ మెహతా అన్నట్టు చెప్పబడుతున్న కొన్నిమాటలపట్ల ప్రొఫెసర్ హిరేన్‌ముఖర్జీ తన అత్యంతరాన్ని తెలిపి ఈ మాటలు అశ్లీలంగావున్నవని, సభకుకూడా అవమానకరంగా వున్నవని అన్నారు.

దానిపై స్పీకర్ మాట్లాడుతూ, నిన్న హక్కుల తీర్మానం ప్రతిపాదనకు తాను అవకాశాన్ని తిరస్కరించిన దృష్ట్యా శ్రీ ముఖర్జీ నేడు ఈ వ్యాఖ్యలను చేయడం అభ్యంతరకరమని అన్నారు.

తాను సభలో చేయదలచిన ప్రకటనను ఒక విదేశీ వ్యవస్థకూడా అమోదించడం జరిగినట్టు శ్రీ మెహతాయే అంగీకరించారని, అటువంటి ప్రకటనను తాను నిరాదరించకోవలేదని కమ్యూనిస్టు సభ్యులు పేర్కొని వాకౌట్ జరిపారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 13 —

విజయవాడ పట్టణంలో నేడు గరిష్ఠ ఉష్ణోగ్రత 118 డిగ్రీలు.

ఉత్తమసూచన

(1వ పేజీ తరువాయి)

అగ్ని బాధితులవల్ల ఆయన సానుభూతి వ్యక్తపరచి ధైర్యంగా పరిస్థితిని ఎదుర్కొనాలని విజ్ఞప్తిచేశారు.

శ్రీ చెన్నారెడ్డి కాకినాడనుంచి నేరుగా దక్కడకు వచ్చారు.

విజయవాడలో తరచు సంభవిస్తున్న అగ్నిప్రమాదాలను గురించి ప్రస్తావించి, కోస్తాజిల్లాలలో స్వల్పవ్యయం గృహనిర్మాణ పద్ధతులు, గృహనిర్మాణ వస్తువులలో మార్పు రావడం అవసరమని అన్నారు.

కాటియాను పాకలకు స్వస్తిచెప్పి అగ్నిపొరబడడానికి వీలులేని కట్టడాలను నిర్మించాలని ఆయన సూచిస్తూ, ఈ లక్ష్యం సాధించడం కష్టమని, ప్రభుత్వం పెద్దపీటను ఆర్థిక సహాయం చేసే పరిస్థితిలో లేదని అన్నారు. ఇంటి యజమానులే తమ కాళ్ళపై తాము నిలబడి ఇందుకు కృషి చేసుకోవలసి వుంటుందని అన్నారు.

ఈ అలవాట్లు, పాత పద్ధతిలో గృహనిర్మాణం చేయాలనే ఆలోచనకు స్వస్తి చెప్పాలని సూచించారు.

స్వల్పాదాయ వర్గాల చిన్నతరహా గృహాలకు సిగరాలలో తీవ్రమైన వత్తిడివున్నదని "తలదాచుకొనేందుకు సొంత ఇల్లు ఒకటి" వుండాలనే వాంఛ బలీయంగా మధ్యతరగతి, క్రింది తరగతి వర్గాలలో గోచరిస్తున్నదని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

పాత పద్ధతి గృహనిర్మాణ పద్ధతులు ఎప్పుడు మారగలవని ప్రశ్నించగా, దానికి కొంతకాలం పడుతుందని, దేశం సువర్ణమైనప్పుడు వాటంతటవే పాతఅలోచనలు అలవాట్లు, విలువలు మారిపోయి కొత్త అవతరించ గలవని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

ప్రజల ధైర్యంతో పరిస్థితిని ఎదుర్కొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మిజో జిల్లాతో ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం

శ్రీ తంగ్‌లూరా సూచన

గౌహతి, మే 13 — మిజోహిల్స్‌ను అన్ని హంగులుగల రాష్ట్రంగా ఏర్పరచిన పక్షంలో ప్రస్తుతం ఆ జిల్లాలో కానవస్తున్న వేర్పాటువాదపోకడ సమసిపోగలదన్న విశ్వాసాన్ని మొన్న ఇక్కడ మిజోహిల్స్‌కు చెందిన పార్లమెంట్ సభ్యుడు శ్రీ తంగ్‌లూరా వ్యక్తపరచారు.

మిజో సెషన్ ప్రజ్ సభ్యులలో పెక్కుమందిలో హృదయ పరివర్తన సాధించి, పక్షపాతానికి పరిపోయులుగా మార్చడానికి వీలుకలదని, అయితే వారికి భద్రత కల్పించగలమని ప్రభుత్వం హామీ నివ్వాలని శ్రీ తంగ్‌లూరా తెలిపారు.

మిజోహిల్స్ జిల్లా సందర్శనకై వెడుతున్న శ్రీ తంగ్‌లూరా పత్రికావిలేకరులతో మాట్లాడుతూ, మిజోహిల్స్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసిన పక్షంలో ప్రస్తుత పరిస్థితి మరింత విషమించినదని శ్రీ ముఖర్జీ తన సాక్ష్యంలో తెలియజేశాడు.

అల్పాదాయవర్గాల గృహ నిర్మాణం

రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, మే 13—అల్పాదాయ వర్గాలవారికి గృహాల నిర్మాణానికి పథకాలను అమలుచేసే నిమిత్తం స్థలాల సేకరణకుగాను రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక నిధులను ఏర్పాటుచేయాలని కేంద్ర వర్కు, గృహనిర్మాణాల శాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా సూచించాడు.

తన శాఖకు సంబంధించిన పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో అయన మొదట ప్రజలందరికీ గృహనిర్మాణాలకై స్థలాల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్న జీతభత్యాలు కార్పొరేషన్ ఈ ఋణాలను 25 సంవత్సరాల తర్వాత ఏకమొత్తంగా చెల్లించవచ్చునని అంగీకరించిందని (శ్రీ ఖన్నా పేర్కొనెను. 25 సంవత్సరాలవరకు కార్పొరేషన్‌కు చెల్లించవలసిన సొమ్మును తిరిగి ఇళ్ళస్థలాల కొనుగోలుకు వినియోగించవచ్చునని అన్నారు.

అల్పవృత్తిలోనున్న పట్టణాల శివార్లలో నుంచి ఇళ్ళస్థలాల ధరలు పెరగకుండా ఆ స్థలాలను హెచ్చు విస్తీర్ణాలలో ఖరీదు చేయడం లక్ష్యంగా తమశాఖ ఒక పథకాన్ని 1959 లో నిర్ణయించేసిందని. ఈవిధంగా ఖరీదుచేసిన విశాల ప్రాంతాలను చిన్నచిన్న ప్రాంతాలుగా విభజించి మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలవారికి గృహనిర్మాణ పథకాలను అమలు చేయవచ్చునని ఆయన అన్నారు.

ఫ్యాక్టరీలవారు తమ సిబ్బందికి ఇళ్ళను కట్టి ఇచ్చే నిమిత్తం ఫ్యాక్టరీలకు తమశాఖ ఋణాలను మంజూరు చేయాలన్న సూచనను శ్రీ ఖన్నా ప్రస్తావించి, పరిశ్రమల సిబ్బంది ఇళ్ళను కట్టి కొనదలిస్తే నిర్మాణ వ్యయంలో 50 నుంచి 75 శాతం వంకు ఋణంగాను, 25 శాతం గ్రాంటుగాను ఇవ్వడం జరుగనున్నదని అన్నారు. ఈ ఋణాలను పరిశ్రమల యజమానులు 15 లేక 25 సంవత్సరాలలో తీర్చవలసి వుంటుందని కూడా ఆయన అన్నారు.

హైదరాబాద్, మే 13—ఆదాయం పన్ను శాఖాధికారులు మొన్న ఇక్కడ ఒక వ్యక్తి ఇంటిపై దాడిచేసి పెద్ద మొత్తంలో డబ్బు, పుస్తకాలు, డాక్యుమెంటు స్వాధీనపర్చుకున్నారు. ఈ వ్యక్తి ఎస్టేట్లు కొనడం అమ్మడం వంటి వ్యాపారం చేస్తాడు,

ఆదాయం పన్ను కట్టకుండా దాచిపెట్టిన డబ్బుపై పన్ను విధించుతారని అనుకుంటున్నారు. ప

ఆధునిక పద్ధతులలో వ్యవసాయాభివృద్ధి

దేశ భవిష్యత్తుకు ముఖ్యావసరమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మే 13—

నేడు మనదేశంలో అందరికంటె రైతు అత్యంత ప్రధానమైన వ్యక్తి అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విన్న ఇక్కడ వివరించారు.

మన జాతీయ కార్యక్రమాలన్నీ వ్యవసాయ పరకాలపైనే ఆధారపడి వున్నవని. ఈ వ్యవసాయ పరకాలు జయప్రదం కావడానికి మూలకారకుడు రైతేనని ఆమె అన్నారు.

రైతులు, వ్యవసాయ నిపుణులు హాజరైన అఖిలభారత సదస్సులు, విత్తనాల అభివృద్ధి గోష్ఠికి ఆమె ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా అన్నారు. గోష్ఠికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తన ప్రసంగంలో ఆధునికవ్యవసాయ పరికరాలను ఉపయోగించడంవల్ల రైతులు భూమిపుత్రుని అసక్తిని ప్రకటించి వారి రాజకీయపేత్తలను, ప్రణాళికాకర్తలనుకూడ ముందంజ వేస్తున్నారన్నారు.

ప్రధాని ఇందిరాగాంధి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ హెచ్చుమంది రైతులు ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంబిస్తే భారతీయ వ్యవసాయం భవిష్యత్తు మహోజ్వలంగా వుండగలదన్నారు.

రైతులకు ఎక్కువ దిగుబడి నిచ్చే మేలిరకం విత్తనాల సరఫరాను ఆమె ప్రశంసించారు. అయితే వాటికి ఎక్కువగా పెట్టుబడి, హెచ్చు శ్రమ అవసరమైనందున చాలమంది రైతులు ఈ కొత్తరకాలను వినియోగించుకోవలేకపోతున్నారన్నారు.

ఈ కారణంగా ప్రభుత్వం రైతులకు తోడ్పడే కొత్తపద్ధతి చేపట్టిందన్నారు.

మేలిరకం విత్తనాల అవసరతను ఆమె వివరిస్తూ మన కొత్త ప్రయోగం విజయం దానిపైనే ఆధారపడివున్నదన్నారు.

హెచ్చుగా దిగుబడినిచ్చే విత్తనాలకు ఎరువు విశేషంగా పెడగుతవున్నదని. అందువల్ల ప్రభుత్వ రంగంలోగాని, ప్రయివేటుగానైనా ఈ విత్తనాలను ఎక్కువగా ఉత్పత్తిచేయడం అవసరమని ఆమె అన్నారు.

యూనిసెఫ్ నివేదికలోని గోటి గ్రామంలో మంచినీరు నాలు విషాదకరం తిన్న ఫలితంగా ఆ గ్రామం పరిశీలనలోనున్నదు వార్త.

భారత్ సేవక్ సమాజ్‌పై కువిమర్శలు

శ్రీ బూర్గుల రామకృష్ణారావు ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13—ప్రజల దృష్టిలో కాంగ్రెసుపార్టీ తన ప్రాముఖ్యాన్ని కోల్పోతుండడం విచారకరమని మాజీ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు మొన్న ఇక్కడ జరిగిన భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తలలో సభలో మాట్లాడుతూ చెప్పారు. శ్రీ బూర్గుల భారత్ సేవక్ సమాజ్ చైర్మన్‌గా గయమితులైనారు.

కాంగ్రెసుపార్టీకి సంఖ్యా బలం పెరుగుతున్న వ్యక్తి ప్రజల దృష్టిలో ప్రాధాన్యాన్ని కోల్పోతున్నదని ఆయన అన్నారు. దేశంలోని రాజకీయ వాతావరణం మొత్తంగా కలుషితం కావడమే ఇందుకు ప్రధానమైన కారణమని తెలిపారు.

కాంగ్రెసులో వున్న కలుషిత వాతావరణ ప్రభావం ప్రజాజీవితంలోని వివిధ రంగాలకు వ్యాపించినదని, ఈ పరిస్థితి భారత్ సేవక్ సమాజ్‌కు కూడా ఏర్పడిందని శ్రీ బూర్గుల పేర్కొన్నారు.

భారత్ సేవక్ సమాజ్‌ను విమర్శించడంలో కాంగ్రెసు నాయకులు సిగ్గు చూపడంలేదని, కాంగ్రెసు నాయకులు చేస్తున్న ఎదతెరిపిలేని విమర్శల ఫలితంగానే కేంద్ర మంత్రి శ్రీ నందా భారత్ సేవక్ సమాజ్‌నుంచి నిష్క్రమించడం జరిగిందని భావించేవారు కంటె, ఈ సంస్థ అనేకరెట్లు ఉత్తమంగా పనిచేస్తున్నదని ఆయన వాక్రుచ్చారు.

కేంద్ర స్థాయిలోగల భారత్ సేవక్ సమాజ్ నిర్మాణ కార్యక్రమాన్ని విడిచివేయాలని ఆలోచిస్తున్నదని, సంస్థకు "చెడ్డపేరు" రావడానికి ఈకార్యక్రమమే కారణమని ఆయన చెప్పారు.

భారత్ సేవక్ సమాజ్ రాష్ట్రశాఖ అధ్యక్షులుగా నియమితులైన శ్రీ బూర్గుల రామకృష్ణారావుకు స్వాగతం చెప్పడానికి, అధ్యక్షపదవినుంచి తప్పుకున్న శ్రీ ఎమ్. నరసింగరావుకు వీడ్కోలు ఇవ్వడానికి ఈ సభ ఏర్పాటుచేశారు. శ్రీ నారాయణదాసు అధ్యక్షత వహించారు. శ్రీ దుల్లాస్ పంపిన సందేశాలు చేశారు.

పాక్, చైనాలనుంచి ఇండియాకు ప్రమాదం

ఎదుర్కొనడానికి తగు రక్షణ చర్యలు తీసుకుంటున్నట్టు శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 13—

చైనా, పాకిస్తాన్‌ల నుంచి ఉమ్మడిగాను, వేర్వేరుగాను మన దేశానికి గల ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి తగు విధంగా రక్షణ చర్యలు తీసుకొనబడుతున్నవని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో హామీ యిచ్చారు.

మన సరిహద్దులలో పాకిస్తాన్, చైనాలు చేస్తున్న సైన్య సన్నాహాలను గురించి భారత ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని ఆయన చెప్పారు.

ఉత్తర సరిహద్దులలో పాక్ చైనాలు సేనలను సమీకరించి, చైనీక సన్నాహాలు చేస్తున్నట్టు వచ్చిన వార్తలపై ప్రశ్నలు వేసిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ చైనా, పాకిస్తాన్‌లు ఏమైనా ఇండియాపై దండెత్తే అవకాశంలేదని ప్రభుత్వం భావించడంలేదని ఆ రెండు దేశాలు వేర్వేరుగాను, ఉమ్మడిగాను దాడిచేసే ప్రమాదంలేకపోలేదని ప్రభుత్వం గుర్తించినదని పేర్కొన్నారు.

మన ఉత్తర సరిహద్దులలో చైనీస్ సైనికదళాలు 125 వేల నుంచి 150 వేలవరకు కలవని అంచనావేసినట్లు ఆయన తెలిపారు. ఈ సైన్యం మొత్తం ఉత్తర సరిహద్దులకు వ్యాపించివున్నదని ఒక్క సంఖ్యలు చేరాక ఏ ప్రాంతంలో చైనా తన సేనలను కేంద్రీకరిస్తున్నదో మనం తెలుసుకుని, దానిపై లోతుగా పరిశీలించాలని ఈవర్యకమ్యూనికేషన్ల అభివృద్ధిపై ఆధారపడివున్నదని ఆయన చెప్పారు.



కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ జూన్‌లో రష్యా, సెప్టెంబరులో అమెరికా సందర్శించనున్నారు—వార్త.

రాష్ట్రంలో ఎన్. సి. సి. కేడెట్ల సంఖ్య

30 వేల మంది వరకు పెంచడానికి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13—చతుర్థ ప్రణాళిక ముగిసేనాటికి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్. సి. సి. సభ్యుల సంఖ్యను 30 వేల వరకు పెంచడం జరుగుతుందని ఎన్.సి.సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్ర సింగ్ మొన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ వీరేంద్ర సింగ్ జనరల్ అయిన సందర్భంలో ఇక్కడి జూనియర్ లాన్స్‌లో ఎన్. సి. సి. అధికారులు, కేడెట్‌ల ఉద్యోగాల పద జరిపారు. కొత్తగా నియమితులైన డైరెక్టర్ జనరల్ శ్రీ డి. ప్రేమ్ చంద్‌కు ఈ సభలోనే స్వాగతం చెప్పారు.

దేశంలో ఇప్పుడు మొత్తం రెండు లక్షల మంది ఎన్. సి. సి. కేడెట్లు కలరని ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి జూనియర్ డివిజన్ సంఖ్య ఆరువేలని, దీన్ని 15 వేలకు, 11 వేల వరకుగల సీనియర్ డివిజన్‌ను 15 వేల వరకు పెంచడానికి నిర్ణయించారని శ్రీ వీరేంద్ర సింగ్ తెలియ జేశారు.

ఎన్. సి. సి. ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టే ప్రతిపాదన

ఎన్. సి. సి. ని విద్యారంగంలో పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను అంతర్-విశ్వవిద్యాలయాల బోర్డు పరిశీలిస్తున్నదని మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ మొన్న ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

బెంగుళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎన్. సి. సి. ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టారని. మైసూరు యూనివర్సిటీ కూడా ఈ చర్య తీసుకొనవలసిందిగా సూచించే విషయమై మైసూరు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అయన చెప్పారు.

రాష్ట్రాలప్రణాళికలపై తిరిగి పరిశీలన: శ్రీ మెహతా హామీ

న్యూఢిల్లీ, మే 13— రాష్ట్రాల ప్రణాళికల విషయంలో ఈ సంవత్సరంలో తిరిగి పరిశీలన జరుగగలదని రాష్ట్రాలకు కేంద్రం హామీనిచ్చినట్టు ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతా నిన్న లోకసభలో చెప్పారు.

లోగడ ఆమోదించిన ప్రణాళికలలో కొన్ని రాష్ట్రాల ప్రధానావసరాలకూడా తూగేలా లేనిలేవని. పరిస్థితి మెరుగుపడితే మరికొంత సహాయాన్ని ఇచ్చేయడం సాధ్యంగా గల ప్రణాళికలను తిరిగి పరిశీలించడం జరగుతుందని కేంద్రం హామీనిచ్చినట్టు శ్రీ మెహతా వివరించారు.

1966-67 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్రాల ప్రణాళికలనుగురించి సభ్యులు వ్యక్తపరచిన జవాబుగా శ్రీ మెహతా పైవిషయం వెల్లడించారు.

ప్రధాని శ్రీమతి ఇందిర భువనేశ్వర్ రాక

భువనేశ్వర్, మే 13 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేత మధ్యాహ్నం ఇక్కడికి వస్తారు. అక్కడ ఆమె రెండు రోజులు వుంటారు. విద్యార్థి ప్రాంతాలను సందర్శిస్తారు.

ప్రధాని శ్రీమతి ఇందిరకు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠి, ఇతర మంత్రులు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ విజయకుమార్‌పాణి స్వాగతం చెప్పారు.

"అబ్దుల్లా విడుదలకు ఇది సమయం కాదు"

—శ్రీ సాదిక్ ఉద్ఘాటన

శ్రీనగర్, మే 13—

ప్రస్తుత సమయంలో షేక్ అబ్దుల్లాను నిర్బంధంనుంచివిడుదలచేయడానికి తాను వ్యతిరేకిస్తానని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్. సాదిక్ నిన్న ఇక్కడ స్పష్టంచేశారు.

కాశ్మీర్ సందర్శనకు వచ్చిన ఎంఎల్. మహారాష్ట్ర, గుజరాత్‌లకు చెందిన పార్లమెంటు సభ్యుల బృందం సమావేశంలో మాట్లాడుతూ, షేక్ అబ్దుల్లాను విడుదల చేయడానికి ఇది తగిన సమయం కాదని, ఆయన విడుదల వల్ల దేశానికి ఏవిధంగాను ప్రయోజనం కలగదని శ్రీ సాదిక్ పేర్కొన్నారు.

ఒకవ్యక్తి రాజ్యాంగానికి బద్ధుడై వున్నప్పుడే, రాజ్యాంగం ప్రకారం గ్యారంటీ ఇవ్వబడిన స్వేచ్ఛను అవ్యక్తి అనుభవించే అర్హత కలదని, కాని అవ్యక్తి పొరుగువారి పరతంత్రతను అంగీకరించని పక్షంలో రాజ్యాంగం ద్వారా రక్షణ పొందజాలడని ముఖ్యమంత్రి వివరించారు.

1964లో షేక్ అబ్దుల్లాను విడుదల చేసిన తర్వాత భారత రాజకీయ జీవితంలోకి ప్రవేశించడానికి ఆయనకు అనేక అవకాశాలు కలిగించడం జరిగిందని, ఆయన రాజ్యాంగానికి కట్టుబడి వున్నపక్షంలో భారతీయ కుటుంబంలో ఒక సభ్యుడుగా పరిగణింపబడేవాడని, కాని తాను భారతీయుడనని కావన్న దృక్పథం వుండడం వల్ల వీర్యల వారికి దారి తీసినదని శ్రీ సాదిక్ తెలిపారు. కాశ్మీర్‌లో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నదని చెప్పారు.

దేశంలో ఉత్పత్తులపై సమగ్ర పరిశీలన

ఆర్థిక మంత్రి శ్రీ చౌధురి వివరణ

న్యూఢిల్లీ, మే 13— రాబడులు, కూలీ. శంలోని ఉత్పత్తులను పరిశీలించవలసిన అవసరాన్ని ఆర్థిక శాఖమంత్రి శ్రీ కె. చీ. చౌధురి నిన్న రాజ్యసభలో చెప్పారు.

అభివృద్ధి కార్యక్రమాలకోసం విదేశ సహాయంపై ఆధారపడవలసివుంటుందని ఆయన అన్నారు.

ఎడువుల పరిశ్రమ విషయంలో విదేశీ సహకారం సత్యమైన పద్ధతిలోను, వ్యాపార పరంగాను జరుగుతుందన్నారు.

ఇండో-అమెరికన్ ఫౌండేషన్‌ను అయన సమర్థించారు.

పరోక్షపు పన్నులు తగ్గించాలన్న ప్రతిపాదనను అయన త్రోసిపుచ్చారు.

ఫైనాన్సు బిల్లును రాజ్యసభ నిన్న త్రివ్రి సంవత్సరంతో 1966-67 బడ్జెట్ ప్రతిపాదనలను పార్లమెంటు ఆమోదించింది.

కోర్టులో కొట్టివేసిన కేసు

అధికారుల విచారణకు వ్యతిరేకంగా హైకోర్టులో రిట్

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, మే 13— దుర్భావకారం క్రిమినల్ కోర్టులో విచారణ జరిగి కోర్టువారు కేసును కొట్టివేసిన తర్వాత, అవే ఆరోపణలపై అధికారులు ప్రభుత్వాలద్వారా దర్యాప్తు జరిపి, కేసు విధించవచ్చునా అన్నవిషయంపై శ్రీ టి. వెంకటయ్య అనే పోలీసు కానిస్టేబిల్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను శ్రీ జస్టిస్ వెంకటేశం విచారణకు తీసుకున్నారు.

చైనా భూభాగంపై అమెరికన్ ఫైటర్లు

తమ విమానం ఒకదానిని కూల్చివేసినట్టు పీకింగ్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

యుద్ధాన్ని రెచ్చగొట్టడానికి వాషింగ్టన్ సాహసిస్తే తీవ్ర ప్రతీకారం తప్పదని హెచ్చరిక

పీకింగ్, మే 13—

నిన్నటి అమెరికన్ ఫైటర్ విమానాలు నిన్న తమ భూభాగంలో ప్రవేశించి, మిసైల్‌ను ప్రయోగించి తమ విమానం ఒక దానిని కూల్చివేసినట్టు చైనా వార్తాసంస్థ నిన్న రాత్రి ఒక ప్రకటన చేసింది.

యూనాన్ రాష్ట్రంలోని మల్యాన్ పట్టణానికి ఆగ్నేయ దిశగా వున్న ప్రాంతంపైనున్న సాయంత్రం 4.17 గంటలకు విమానాలువచ్చి చైనా విమానాలపై మిసైల్‌ను ప్రయోగించినట్టు ఈ వార్తాసంస్థ పేర్కొంటోంది.

చైనా విమానాలు ఎదురు దాడి జరపగా అమెరికన్ విమానాలు దక్షిణ దిశగా వెళ్లిపోయాయట.

చైనా ప్రభుత్వం హెచ్చరిక

హాంగ్‌కాంగ్, మే 13— చైనాతో యుద్ధానికి దిగడానికే అమెరికా సాహసించే పక్షంలో చైనా ప్రజలు అమెరికా యుద్ధపాటవాన్ని ధ్వంసంచేసివేయగలరని పీకింగ్ ప్రభుత్వం నిన్న అమెరికాను హెచ్చరించింది.

చైనా ప్రాంతంలోనికి అమెరికన్ విమానం నిన్న చొచ్చుకొనివచ్చి, చైనా విమానం ఒకదానిని కూల్చివేసిన సంఘటనను పురస్కరించుకొని 'పీపుల్స్ డైలీ' ఈ హెచ్చరిక చేసింది.

నిన్నటి సంఘటననుయుద్ధాన్ని రెచ్చగొట్టడానికి అమెరికా చైనాకొన్నచర్యగా చైనాఅభివర్ణించి తన తీవ్ర అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

ఈ సంఘటన జరిగిన యూనాన్ రాష్ట్ర ప్రాంతం బర్మా, ఉత్తరవియత్నాం లావాస్ దేశాల సరిహద్దులలో వున్నది. చైనా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఈ సంఘటనకై వ్యాఖ్యానిస్తూ అమెరికాపై చైనా ప్రజల ప్రతీకారం జరుపగలరని ఇటువంటి చర్యలకు చాలా లొంగేటట్టేలేదని హెచ్చరించారు.

వియత్నాం సమస్యలో సమితి జోక్యానికి అవకాశం లేదట

న్యూయార్క్, మే 13—వియత్నాంలో శాంతి పరిరక్షణను వుద్దేశించిన పీస్‌కీపింగ్ సమితి కలుగజేసుకొనడానికి రిప్బ్లిక్ ఆఫ్ వియత్నాం నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

కాను సభ్యదేశాలు, ప్రత్యేకించి అగ్రరాజ్యాలు అభిప్రాయాలను మార్చుకోవడానికి ప్రతిబంధకాలు తొలగిపోతాయి అని థాంట్ వివరించారు. అయినప్పటికి శాంతియత్నాలలో శాంతిసాధనకు తన వ్యక్తిగత హోదాలో కృషిని కొనసాగించగలనని ఆయన హామీ నిచ్చారు.

స్వతంత్రపార్టీ రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు

బుచ్చిరెడ్డిపాలెంలో 19 వ తేదీన సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13— స్వతంత్రపార్టీ రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో ఈ నెల 19 వ తేదీన సమావేశం జరుపుకున్నది. అసెంబ్లీ నియోజక వర్గం నుంచి శాసనసభలకు జరిగే ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థిని ఎన్నికచేసే విషయమై చర్చిస్తారు.

వచ్చే ఎన్నికలలో అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే విషయంలో తమ అభ్యర్థులను గురించి పరిశీలిస్తారు.

స్వతంత్రపార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు ఈ నెల 26 వ తేదీన సమావేశం జరుపుకుంది.

రాష్ట్ర శాసనమండలి ఎన్నికల కార్యక్రమం

న్యూఢిల్లీ, మే 13—ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి స్థానికసంస్థల నియోజక వర్గాలనుంచి జరుగనున్న ఎన్నికల కార్యక్రమాన్ని నిన్న ఎలెక్షన్ కమిషన్ ప్రకటించింది.

నామినేషన్‌లకు చివరితేదీ మే 21. నామినేషన్‌ల పరిశీలన మే 22వ తేదీ. ఉపసంహరణ మే 26. పోలింగ్ జూన్ 15వ తేదీ.

పాత్రికేయులు

ప్రత్యేక తూర్పాలు

సంధ్రహంగా

పి. ఎల్. నిధులు: అమెరికా దాన్యాలను ఇండియాకు అమ్మకంవల్ల వచ్చిన నిధులలో గత మార్చి నెలాఖరుకు అర్చుకాకుండా నిల్వవున్న మొత్తం 338 కోట్ల రూపాయలు వున్నాయి ఆర్థిక మంత్రి శ్రీ చౌధురి బుధవారంనాడు రాజ్యసభలో ప్రకటించారు.

పాకిస్తాన్ విచారణ: గత మే నెలలో సింధుజలాల కమిషన్ సమావేశాలకు హాజరు కావడానికై పాకిస్తాన్ వస్తున్న భారత కమిషనరును, ఆయన సలహాదారులను లాహోర్ రాకుండా అనుమతి నిరాకరించడం జరిగినందుకు పాకిస్తాన్ ప్రతినిధి తన విచారాన్ని వ్యక్తంచేసినట్టు ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ గురువారంనాడు లోకసభలో వెల్లడించారు.

కుటుంబ నియంత్రణ: కుటుంబ నియంత్రణ పథకాల ఫలితంగా అనిచిత ప్రవర్తన పెరిగిపోయిందనన్న ఆరోపణలు నిరాధారమని ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి గురువారంనాడు లోకసభలో ఖండించారు.

మిషాల్ సేన్‌కు అవార్డు: ఇండియా, సింహళం మధ్యగల పాక్ జలసంధిని తుడిచి మిషాల్ సేన్‌కు అవార్డును ప్రకటించే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్త దర్శన్ బుధవారంనాడు లోకసభలో వెల్లడించారు.

సేలం ఉక్కు ఫ్యాక్టరీ: సేలంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సమస్యపై కమిషన్ నివేదికను ఆధారంగా నిర్మించిన పథకానికై ఇప్పటి పలహారాదుల అభిప్రాయాలకై ప్రభుత్వం నిరీక్షిస్తున్నదని ఇనుము, ఉక్కుశాఖ ఉపమంత్రి శ్రీ వి.సి. షేథ్ గురువారంనాడు రాజ్యసభలో వెల్లడించారు.

ఇండో-అమెరికన్ ఫౌండేషన్

పరిశోధనల అభివృద్ధికి తోడ్పడగలదని డాక్టర్ డి.ఎస్. రెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13—ఇండో-అమెరికన్ ఫౌండేషన్ మన దేశంలో పరిశోధనల వ్యాప్తికి తోడ్పడగలదని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి మొన్న ఇక్కడ చెప్పారు.

ఈ సంస్థ వల్ల కొంతమంది భయాందోళనలు చెందడానికి గల కారణం తప్పక బోధపడలేదని, ఈ సంస్థవల్ల ఎంతో ప్రయోజనం కలదని ఆయన అన్నారు.

భారతీయ సాంస్కృతికై ఇండో-అమెరికన్ ఫౌండేషన్ ప్రభావం పడగలదన్న ఆందోళన కొందరికి వున్నదని, కాని మన మేధావులు తక్కువ వాడుకారని, ఎట్టి ప్రభావానికి లోనుకాకుండా మన సంస్కృతిని కాపాడగలరని డాక్టర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సంస్థవల్ల కలిగే పూర్తి పరిణామాలను గురించి తాము పరిశీలించలేదని ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన పలువురు అధ్యాపకులు అధ్యాపకులు చెప్పారు.

విద్యాధరంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలని సెకండరీ టీచర్ల ప్రతినిధివర్గం చేసిన అభ్యర్థనను ప్రధాన మంత్రి తిరస్కరించినట్టు వార్త.

పెత్తందారు

"స్వప్నలోక యాత్ర"

మ్యాన్స్‌ఫీల్డ్

వివిధ రకముల బండ్ల కోసం 101 వివిధ రకాల టైర్లు తయారు చేస్తూంది



మ్యాన్స్‌ఫీల్డ్‌వారి టైర్లు కార్లకు, ట్రక్కులకు, బ్రాన్లకు, జీపులకు, మోటారు సైకిళ్ళకు, స్కూటర్లకు ఆంతువులు లాగే బండ్లకు...నిజానికి అన్ని రకాల టైర్లు గలవు. ప్రతి టైరూ విశిష్టమైనది. ప్రతిదీ ప్రత్యేకంగా కోరిందంటి ప్రత్యేకంగా శ్రేష్ఠతా ప్రమాణము నిలిపి యుండబడింది.

తయారు చేయువారు: మద్రాసు రబ్బర్ ఫ్యాక్టరీ (లిమిటెడ్) మ్యాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఏ. వారి సహకారముతో.

టైర్ల నిర్మాణంలో 50 సంవత్సరాల అనుభవం. MRF

మ్యాన్స్‌ఫీల్డ్- కండబలంగల టైరు



విజయవాడ బీభత్స పరిస్థితి: రెవిన్యూమంత్రి ఆవేదన

శాంతిభద్రతల పరిరక్షణకు అదనపు పోలీసు బలాలు వస్తున్నట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి") విజయవాడ, మే 12—

విజయవాడలోని బీభత్సదృశ్యాలు రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిని కదిలించివేసినవి. తరచు దుర్ఘటనలు జరగడంవల్ల ఆయన ఎంతో ఆవేదన వ్యక్తపరచారు.

అగ్ని ప్రమాదానికి గురి అయిన ఇంటికి 50 రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. మృతుల కుటుంబాలకు వంద రూపాయల వంతున సహాయం లభించగలదని మంత్రి అన్నారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేటి సాయంత్రం విజయవాడలో అగ్నిప్రమాదాలకు గురి అయిన ప్రాంతాలను సందర్శించి వచ్చారు. ఆ తరువాత పత్రికలవారితో మాట్లాడుతూ అగ్నిబాధితులకు అన్నివిధాల సహాయం చేయడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయగలదని అన్నారు.

అగ్నిప్రమాదానికి గురిఅయిన ఇంటికి 50 రూపాయలవంతున ఆర్థిక సహాయం ఇవ్వవలసినదిగా కలెక్టర్‌ను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అద్దెకుంటున్న వారి విషయంలో ఆయా సందర్భాలనుబట్టి కలెక్టరు తగిన సహాయ చర్యలు గైకొనగలరని అన్నారు.

పత్రికాగోష్ఠికి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఏ. కె. కె. నంబియార్ కూడా హాజరయ్యారు.

విజయవాడ దుర్ఘటనలను గురించి మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రస్తావించి, ఇది ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలుగా పేర్కొన్నారు.

విజయవాడలో అదనపు పోలీసు స్టేషన్‌లు

విజయవాడ జిల్లా కరవిన వది సంవత్సరాలలోను దాదాపు రెట్టింపు అయినదనీ అయితే వది సంవత్సరాల నాటి అవసరాల దృష్ట్యా పోలీసు బలగం ఏర్పాటు జరిగినదనీ, ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా అదనపు పోలీసుస్టేషన్‌లు ఏర్పాటుచేయు విషయం ప్రభుత్వం పరిశీలించగలదని మంత్రి అన్నారు.

అగ్నిమాపక కేంద్రాన్ని మరింత పటిష్టం చేయడం విషయం కూడా పరిశీలించడం జరుగుతుంది.

సహాయ చర్యలను గురించి మంత్రి ప్రస్తావించి ప్రధాని సహాయనిధి నుంచి కొంత మొత్తం రావడానికి కృషి జరగగలదని అన్నారు. ప్రభుత్వం ఇప్పుడుయిస్తున్న దానికి తోడుగా దానిని కూడా అగ్నిబాధితులకు యిస్తారు.

పట్టణంలోని పెద్దలతోను, వాణిజ్య ప్రముఖులతోను మంత్రి సహాయకార్యక్రమాలపై సమాలోచనలు జరిపారు, ఉదారంగా సహాయం చేయాలని విజ్ఞప్తిచేశారు.

ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాలలో రెండువేలగృహాలు పరకూమప్రీతి అయినట్టు, 5000 కుటుంబాలు నిర్వాసితులయినట్టు అధికార పూర్వక అంచనా. ఆస్తినష్టం వివరాలను సేకరిస్తున్నట్టు మంత్రి తెలిపారు.

అగ్నిప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు నూరేసి రూపాయల సహాయ మిస్తున్నట్టు తెలిపారు. వృద్ధాప్య పెన్షన్‌ల వంటి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. కృష్ణలంకలో కుటుంబ సభ్యులను పోగొట్టుకొని చివరికి మిగిలిన ముదుసలికి తగు సహాయం లభించగలదని అన్నారు.

అగ్నిబాధితులలోని ప్రభుత్వ ఉద్యోగులకు మూడు నెలల జీతం అడ్వాన్సుగా మంజూరు చేసినట్టు శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

మంత్రి పలుప్రాంతాల పరిశీలన

రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి పట్టణంలో అగ్నిప్రమాదాలు జరిగిన పలు ప్రాంతాలను చూశారు.

అగ్నిప్రమాదం జరిగి అప్పుడే 24 గంటలు దాటినప్పటికి పారిశుద్ధ్యం వరకీంచే చర్యలు లోపించడం మంత్రి దృష్టిని ఆకర్షించినవి. విజయాటాకీసు ప్రాంతంలో శ్రీ రామచంద్రారెడ్డి ఈ విషయం పేర్కొంటూ మునిసిపల్ అధికారులు సకాలంలో చర్యలు గైకొనవలసిన కన్పిస్తున్నదని అన్నారు.

వెంటనే పారిశుద్ధ్య చర్యలు గైకొనాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలకు గురిఅయిన ప్రాంతాలలో చెత్తాచెదరంతో దుర్గంధ భూయిష్ఠంగా వున్నాయి.

అగ్నిబాధితులకు సహాయ చర్యలు

విజయవాడ అగ్నిబాధితులకు అనేక అనధికార సంస్థలు సహాయాన్ని అందజేస్తున్నాయి. రైస్ మిల్లర్స్ 35 బస్తాల బియ్యం విరాళంగా యిచ్చారు.

కుటుంబానికి కిలో వంతున అధికారులు పంచుతున్నారు.

మోటారు డీలర్స్ అసోసియేషన్ 5000 రూపాయల నగదును విరాళంగా యిచ్చారు. హోటల్ అసోసియేషన్‌వారు 500 ఆహారం ప్యాకెట్లు యిచ్చారు.

రోటరీ క్లబ్ తరపున ఆహార ప్యాకెట్లు లేక బియ్యం విరాళంగా యివ్వగలమని అధ్యక్షులు శ్రీ వచ్చివులను వెంకట సుబ్బారావు తెలిపారు. క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ తరపున బాధిత కుటుంబానికి చీర, లేక ధోతి యివ్వడానికి కృషి జరగగలదని ఆయన మంత్రి శ్రీ రామచంద్రారెడ్డికి తెలిపారు.

కృష్ణాజిల్లాలో రెండు అగ్నిప్రమాదాలు

కాజగ్రామంలో ఘోర దుర్ఘటన జరిగినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 12— కృష్ణాజిల్లా కాజగ్రామంలోను, కందకంపాడులోను అగ్నిప్రమాదాలు జరిగినట్టు నేడిక్కడకువార్త లందినవి.

కందకంపాడులో గడ్డివామి కాలిపోయినది. గ్రామస్థులు మంటలను ఆర్పివేశారు.

కాజ గ్రామంలోని అగ్నిప్రమాదం వివరాలు తెలియరావడం లేదు. అయితే పెద్ద ప్రమాదం జరిగినట్టు వార్తలు సూచిస్తున్నవి.

గుడివాడ నుంచి కూడా అగ్నిమాపక దళం కాజ వెళ్ళినది. నేటి రాత్రి పన్నెండు గంటలకు కూడా అగ్నిమాపకదళం వారు తిరిగి రాలేదు.

సహకార సంస్థలద్వారా తక్కావి ఋణాలు

మంజూరుచేయాలని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, మే 12—ప్రభుత్వం ప్రకటించిన విధానం ప్రకారం తక్కావి ఋణాలను సహకార సంఘాల ద్వారా రైతులకు మంజూరు చేసేటట్టు రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలని అఖిల భారత కేంద్ర భూమి అభివృద్ధి బ్యాంకుల సహకార సంఘం స్థాయీసంఘం కడచిన వారంలో జరిపిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశానికి యూనియన్‌లో సభ్యత్వం కలిగివున్న బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు, స్టేట్ బ్యాంకు నేషనల్ కోఆపరేటివ్ యూనియన్‌ల ప్రతినిధులు హాజరైనారు.

కేంద్ర సహకార శాఖ ఉపమంత్రి శ్రీ ఎన్. డి. మిశ్రా మాట్లాడుతూ, ఋణాలు ఎక్కువగా మంజూరు చేయడంద్వారా వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికి తోడ్పడాలని భూమి తనఖా బ్యాంకులకు సూచించారు.

తిరుపతి ట్రస్టుబోర్డు సమావేశం

తిరుపతి, మే 13—తిరుమల - తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డుల వచ్చే సమావేశం ఈ నెల 19వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు తిరుమలలో జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె. ఉమాపతి ప్రకటిస్తున్నారు.

కాకినాడలో పారిశ్రామిక ప్రదర్శన

మంత్రి శ్రీ చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవం

కాకినాడ, మే 12— స్థానిక ఇంజనీరింగ్ కాలేజి గ్రౌండ్సులో కాకినాడ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ కమిటీ ఆధ్వర్యాన ఏర్పాటుచేయబడిన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనకు నేటి సాయంత్రం రాష్ట్ర ఆర్థిక, పరిశ్రమల మంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవంచేశారు. పట్టణంలో పలు అధికారులు, అనధికారప్రముఖులు పాల్గొనుచుండి ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

రాష్ట్ర సహకారమంత్రి శ్రీ తోట రామస్వామి ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టర్, ఎగ్జిబిషన్ కమిటీ చైర్మన్ శ్రీ ఎమ్. అసదుల్లా సయీద్ అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ అసదుల్లా సయీద్ మాట్లాడుతూ మనదేశం పారిశ్రామికంగా ఎంత ప్రగతిని సాధించినదిగెలియజేసి, పారిశ్రామికాభివృద్ధికి ప్రజలను ప్రోత్సహించడమే పారిశ్రామిక ప్రదర్శన ముఖ్యోద్దేశమని పేర్కొన్నారు.

జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సహకార మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రత్యేకాసక్తి వహించినందుకు కృతజ్ఞత తెలియజేశారు.

మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్, ఎగ్జిబిషన్ కమిటీ కన్వీనర్ శ్రీ మీర్జా అన్వర్ బేగ్ పారిశ్రామిక ప్రదర్శన వివేదికను సమర్పించారు.

దేశంలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి గురించి సామాన్యమానవులకు పారిశ్రామిక ప్రదర్శన తెలియజేస్తుందని ఆయన అన్నారు.

కలెక్టర్ అసదుల్లా సయీద్ వందన సమర్పణ చేశారు.

విజయవాడ, మే 12— పామర్రు అగ్నిబాధితులకు 3500 రూపాయలు పెనమలూరు అగ్నిబాధితులకు 15 వేల రూపాయలు మంజూరు చేసినట్టు నేటి సాయంత్రం ఇక్కడ జిల్లా కలెక్టర్ జయకర్ ఏ. జాన్‌సన్ వెల్లడించారు.

అమెరికానుంచి 47.6 కోట్లు అప్పు

ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, మే 13— అమెరికానుంచి 10 కోట్ల డాలర్ల (47.6 కోట్ల) రూపాయల ఋణానికి సంబంధించి ఇండియా, అమెరికాలమధ్య నేడిక్కడ ఒప్పందం కుదిరింది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు అత్యవసరమైన సరకుల ఎగుమతికి ఈ ఋణం ఉద్దేశించబడింది.

గోధుమ, పత్తి, పొగాకు, ఉక్కు, కార్బన్ బ్లాక్, మోటారు వాహనాల విడిభాగాలు, యంత్రాలు, యంత్ర పరికరాలు, గందకం మొదలైన వాటిని దిగుమతి చేయడానికి అవసరమైన విదేశీమారక ద్రవ్యం ఈ ఋణం ద్వారా సమకూరుతుంది.

ఈ ఒప్పందంపై ఇండియా తరపున ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ టూలిసింగ్, అమెరికా సహాయ సంస్థకు చెందిన జాన్ లూడన్‌లు సంతకాలు చేశారు.

ఈ సంతకాలతో కలిపి అమెరికా ఇంతవరకు ఇచ్చిన ఋణం 3 150 కోట్ల రూపాయలకు చేరింది.

విజయవాడలో అగ్నిభీతి

(1 వ పేజీ తరువాయి)

ప్రత్యేక వడగాల్పులతో ప్రజలు భయాందోళనకు గురైనారు.

చుట్టుగుంటలో 5 పూరిండ్లు దగ్ధం

విజయవాడ, మే 13— చుట్టుగుంటలో రైవన్‌కాల్వ ప్రక్కనేవున్న ఇండ్లకు నేటి ఉదయం ఏడుగంటలకు అగ్నిప్రమాదం సంభవించి, 5 పూరిండ్లు దగ్ధమయ్యాయి

ప్రమాదంగా సాయంత్రం ఇండ్లలో అగ్ని ప్రారంభమయి పరిసర ప్రాంతాలకు వ్యాపించినదని తెలుస్తున్నది. గత మూడు రోజులుగా విజయవాడలో సంభవిస్తున్న అగ్నిప్రమాదాల దృష్ట్యా ముందు జాగ్రత్తకోసం ఆ ఇంటిలోనివారు తమ సామానంతటినీ ఆరుబయటకుచేర్చి, బయటనే కాపురముండున్నట్టు తెలియవచ్చింది.

అగ్నిమాపక యంత్రాలు ప్రమాద స్థలానికి వెంటనేవచ్చి మంటలను అదుపులోకి తెచ్చాయి.

సుందరనగర్‌లో

సుందరనగర్‌లో కూడా నేటి ఉదయం ఎనిమిది గంటలప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించింది.

మొదటగా ఒక పూరింటికి నిప్పు అంటుకొని ప్రక్కనేవున్న ఇంటికి కూడా మంటలు వ్యాపించి రెండు ఇండ్లనుఆహుతిగొన్నది

సకాలంలో అగ్నిమాపక దళంవారువచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఇక్కడ కూడా ప్రమాద కారణం అగమ్యగోచరంగా వున్నది.

గవర్నర్‌పేటలో రెండు ఇళ్లు పరకూమప్రీతి

కాశేశ్వరరావు రోడ్డులో ఒక పాకకు నిప్పు అంటుకొని మరునిమిషంలో దగ్ధమయింది.

అన్నదాన సత్రంవెనుక ఒక చుట్టుగుడిసె పరకూమప్రీతి అయింది.

పట్టణంలో ఉధృతంగా వేసవి గాడ్పులు

గత వారం రోజులుగా సూర్యుడు తన తీక్షణ కిరణాల ప్రభావాన్ని విజయవాడ పౌరులకు రుచి చూపిస్తున్నాడు. కృష్ణలంకలో అగ్నిప్రమాదాలు ప్రారంభమయిన వప్పటి నుంచి వడగాల్పులు వేకువఝామునే ప్రారంభ మవుతున్నాయి. ఉష్ణోగ్రత 117 డిగ్రీల వరకు వెళ్లింది.

విజయవాడలో రోడ్లన్నీ అట్ట పెనాలవలె పెగడ గ్రక్కుతున్నాయి. ఎక్కడ చూచినా మండుటెండ. వడగాల్పులు తప్ప ఏమీ కన్పించడం లేదు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం అయుదుగంటల వరకు వీధులలోనికి రావాలంటే ప్రజలు భయపడుతున్నారు.

లబ్బీపేటలో తిరిగి అగ్నిప్రమాదం

విజయవాడ, మే 13—లబ్బీపేటలో వున్న నందులో ఒక పూరింటికి నేటి ఉదయం 10.30 గంటలకు అకస్మాత్తుగా నిప్పు అంటుకున్నది. అయితే ఆ ఇంటి చుట్టు ప్రక్కలనే వున్న ప్రజలు వెంటనే అదుపు చేశారు.

నిన్న ఉదయం కూడా ఇదే ఇంటికి అనుకుని వున్న పూరింటికి రెండు సార్లు నిప్పు అంటుకున్నది. ఎవరో కావాలని ఈ ఘాతుకకృత్యానికి తలపడుతున్నట్టు ప్రజలు అనుమానిస్తున్నారు. అందుకు తగిన ఆధారాలు కూడా వున్నవని వారు చెబుతున్నారు.

అయితే ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పు అంటుకున్నదా, లేక ఎవరన్నా నిప్పు పెట్టారా అన్న విషయం ఏమీ అధికారికంగా ధృవపడబడలేదు.

లక్ష్మీపురంలో అగ్నిప్రమాదం

సత్యనారాయణపురం రైల్వే కాలనీ, ప్రారంభానికి చెందిన లక్ష్మీపురంలో 4.45 సమీపాలకు అగ్నిప్రమాదానికి గురియైనట్టు ఇప్పుడే వార్త అందింది.

కుమ్మరిపాలెంలో 10 పాకలు బుగ్గిపాలు

విజయవాడ పాతబస్తీలోని కుమ్మరిపాలెములో నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు సంభవించిన అగ్నిప్రమాదంలో 10పూరిండ్లు దగ్ధమయ్యాయి.

ప్రమాదం సంభవించిన వార్త అందగానే పట్టణంలోని అగ్నిమాపక దళంవారు హుటాహుటిని వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చారు.

మరిమూడుచోట్ల అగ్నిప్రమాదాలు

నేటి సాయంత్రం ముత్యాలంపాడు, రామానగరం, బందరుకాల్వవొడ్డు పాకలు అగ్నిప్రమాదానికి గురిఅయినవి. వీటితో మొత్తం తొమ్మిదిసార్లు అగ్ని ప్రమాదాలు జరిగాయి.

విరాళాల సేకరణకు సన్నాహం

పట్టణంలో పెక్కుచోట్ల జరిగిన అగ్నిప్రమాదాలకు గురయిన బాధితుల సహాయార్థం ఇక్కడి భవనాకళాసమితివారి నెహ్రూ కెనెడీ సాంస్కృతికసంఘ విద్యార్థిబృందం 14వ తేదీన వీధులలో ఊరేగింపుతో ధన సేకరణ చేయడానికి నిర్ణయించారు. ఈ కృషిని ప్రోత్సహించి ఊరేగింపును జయప్రదం చేసి పెరిగా విరాళాలు ఇవ్వవలసినదిగా పురజనులకు నేడు విద్యార్థి బృందం వారు విజ్ఞప్తి చేశారు.

అగ్ని బాధితులకు నవయుగవారి భూరి విరాళం

విజయవాడ, మే 13—విజయవాడ అగ్నిబాధితుల సహాయనిధికి శ్రీ నవయుగ ఫిలిమ్స్ వారు వెయ్యి రూపాయల హామీ పత్రాన్ని విరాళంగా యిచ్చారు. ఆంధ్రఫిలిం వాణిజ్య మండలివారు అయిదు వందల రూపాయల విరాళమిచ్చారు.

అనంతనాగ్ జిల్లాలో అకలి బాధలు సంభవించినట్టు వెలువడిన వార్తలు నిజం కావని కాశ్మీర్ ప్రభుత్వం బుధవారం నాడు ఖండించినట్టు శ్రీనగర్ వార్త.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి సమస్యలు

పరిశీలనకై జూన్ నెలలో అమెరికన్ నిపుణుల బృందం రాక

వాషింగ్టన్, మే 12— ఇండియాలో గ్రామీణ విద్యుదీకరణ పథకాల అమలుకు సంబంధించిన విషయాలలో సహాయపడే నిమిత్తం అమెరికన్ నిపుణుల బృందం ఒకటి వచ్చేజూన్‌లో ఇండియాకు బయలుదేరి వెళ్ళనున్నట్టు అధికవర్గాలద్వారా తెలియవచ్చింది.

ఈ నిపుణుల బృందం నీటి రాష్ట్రాలలో 10, 12 వారాలపాటు పర్యటిస్తూ గ్రామీణ సహకార సంఘాల ద్వారా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే, సప్లయిచేసే విషయంలో ప్రైవేట్ పథకాల అమలుకు గల అవకాశాలపై నివేదిక సమర్పిస్తారు. సదరు రాష్ట్రాలలో సర్వేలనుకూడా నిర్వహిస్తారు.

ఇండో-అమెరికన్ ఫౌండేషన్ స్థాపన

మన ప్రయోజనాలకు వ్యతిరేకం కాదని రాజ్యసభలో శ్రీ శచీంద్రచౌధురి వివరణ

న్యూఢిల్లీ, మే 12 —

ఇండో-అమెరికన్ ఫౌండేషన్ స్థాపన ఆర్థికంగాకాని, ఆచరణ రీత్యాకాని పొరపాటుకాబోదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీన్‌చౌధురి నేడు రాజ్యసభలో వక్కాణించారు.

ఫౌండేషన్ బిల్లుపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చిన సందర్భంలో మాట్లాడుతూ పి.ఎల్. 480 ఒప్పందం క్రింద, ఇతర విధాలుగాను అమెరికా ప్రభుత్వం తన ఇష్టం వచ్చిన రీతిలో నిధులు ఇచ్చివేస్తే ప్రస్తావ్యాంశం మరింతగా దెబ్బతినగలదని, అదిగాక, (ఇండో-అమెరికన్ ఫౌండేషన్ క్రింద) ఒక ట్రస్టును ఏర్పాటుచేసి, ఉభయ పక్షాల వారికి ప్రాతినిధ్యం వున్న పక్షంలో మూడు శాతం వడ్డీ రూపంలో లభించే సొమ్మును ఇండియా అంగీకరించిన పథకాలకు ఇచ్చివేయవచ్చునని చెప్పారు.

ఆర్థిక మంత్రి తన 60 నిమిషాల ప్రసంగంలో విదేశ సహాయం గురించి ప్రస్తావించారు. ఈ యేడాది బడ్జెట్‌లో వనరుల విధానంలో తాను చేసిన మార్పులను వివరించారు.

రాబడులు, వేతనాలు, ఉత్పాదకశక్తి వీటిని గురించి సాకల్యంగా పరిశీలించడం అవసరమని చెప్పారు.

విదేశ సహాయాన్ని ప్రస్తావించి, ఈ సహాయం పరిమితంగా వుండాలన్న విషయాన్ని తాను పూర్తిగా అంగీకరిస్తున్నానని, మనదేశం స్వాతంత్ర్యానంతరం ఏ మేరకు అభివృద్ధి సాధించినా, అందుకు మనం చేసిన కృషి ఒక్కటే కారణం కాదని, విదేశ సహాయం కూడా కారణమేనని అన్నారు.

మనకు సహాయం చేస్తున్న దేశాలు కేవలం ఉదారభావంతో చేయడంలేదని, తిరిగి చెల్లించడంలోను, తమ సరకులు కొనడంలోను వరకులు విధిస్తున్నవని చెప్పారు.

ఇండియా ఇప్పటికీ వర్ధమాన దేశమే కావడంచేత విదేశమారకద్రవ్యం, విదేశ సహాయం అవసరాలు హెచ్చినవని శ్రీ చౌధురి పేర్కొన్నారు.

ఆశోక్‌మెహతాపై హక్కుల తీర్మానం

లోకసభలో ప్రతిపాదనకు అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, మే 12 — హోమింగ్ మంత్రి అశోక్‌మెహతాపై కొందరు ప్రతిపక్షసభ్యులు పత్రికాపరంగా దరదిన హక్కుకొంత తీర్మానానికి నేడు లోకసభలో స్పీకరు అనుమతి నిరాకరించారు.

ఈ తీర్మానాన్ని శ్రీమతి రేణూ చక్రవర్తి ప్రభృతులు ప్రతిపాదించారు.

లోకసభలో తాను చేయవలసిన ప్రకటనను ప్రపంచ బ్యాంకి అధ్యక్షునికి, అమెరికన్ అధిగారులకు చూపి పూర్వానుమతి పొందడంద్వారా శ్రీ మెహతా పత్రికాహక్కులను ఉల్లంఘించినట్టు వారు తమతీర్మానంలో పేర్కొన్నారు.

అయితే ఈ సత్యులవాదతో స్పీకర్ ఒకేభవించక తీర్మానానికి అనుమతి నిరాకరించారు.

రాయగడలో పోలీసు కాల్పులు

ముగ్గురి మృతి

భువనేశ్వర్, మే 12— కొరాపుట్ జిల్లా రాయగడ పేపర్ మిల్లు వద్ద సమ్మె చేస్తున్న ఉద్రిక్తులయిన కార్మికులపై గత మంగళవారం పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ముగ్గురు వ్యక్తులు మరణించారు. ఒకరికి తీవ్రంగా గాయాలయినాయి. కాల్పులకు రాళ్ళు విసరిన ఫలితంగా అనేకమంది పోలీసులకు గాయాలయినాయి.

మిల్లులోకి వెడుతున్న గిన్తీ నిల్వలంది సమ్మె ఆపగించడానికి ప్రయత్నించి కార్మికులు మితిమీరి ప్రవర్తించినందున పోలీసులు కాల్పులు చేశారు.

వ్యవసాయ ఉత్పత్తుల సెస్సు బిల్లు

ప్రభుత్వంచే 22 వ క్లాజ్ ఉపసంహరణ

న్యూఢిల్లీ, మే 12 — ఉత్పత్తి సెస్సు బిల్లుకు సంబంధించిన 22వ క్లాజ్ సవరణను ఉపసంహరించుకుంటున్నట్టు నేడు ప్రకటించింది.

ప్రత్యేక పెట్టుబడి వ్యవసాయ ఉత్పత్తుల సెస్సు బిల్లు విషయంలో ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఈ బిల్లును పరిశీలించడానికి సభ్యులు అంగీకరించారు.

దేశద్రోహులపట్ల తీవ్ర చర్యలు

రాజ్యసభలో హోంమంత్రి నందా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 13—గత ఇండో-పాక్ యుద్ధ సమయంలో పాకిస్తాన్ ఆక్రమించిన ప్రాంతాలకు వెళ్ళినవారు జమ్మూ-కాశ్మీర్ ప్రాంతానికి అధిక సంఖ్యలో తిరిగివచ్చారేదని రాజ్యసభలో శ్రీ ఏ. బి. వాజ్‌పాయ్ ప్రశ్నకు సమాధానంగా హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తెలిపారు.

యుద్ధం, సైనికవర్గాల పరిధిలోగా అగమ్య ప్రాంతాలకు వెళ్ళినవారు మాత్రం తిరిగివస్తున్నారని రాష్ట్రప్రభుత్వం వారికి కావలసిన ఏర్పాట్లు చేస్తున్నదని ఆయన అన్నారు.

భారతదేశంపట్ల విశ్వాసం ప్రకటించకుండా ఉన్నవారికి పాకిస్తాన్ ఆయుధాలు అందజేయడం, సైనికశిక్షణ ఇవ్వడంమొదలైన విషయాలను గురించి ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటున్నదా అని శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నించారు. అటువంటి శక్తులు ఎక్కడున్నా సరే వారిమీద తీవ్రదర్యాప్తు తీసుకోవడం జరుగుతుందని శ్రీ నందా అన్నారు.

ప్రారంభంలో డిప్యూటీ హోం మంత్రి శ్రీ పి. కుట్టా శ్రీ బర్ ఏ ప్రశ్నకు సమాధానం ఇస్తూ సరిహద్దు ప్రాంతాల వివసించే ప్రజలకు ఆయుధ శిక్షణ ఇచ్చే విషయాన్ని గురించి సమాచారాన్ని అందజేయడం దేశ ప్రయోజనాల దృష్ట్యా మంచిది కాదని అన్నారు.

మాజీ సైనికులకు సరిహద్దు ప్రాంతాలలో పునరావాసం కల్పించే విషయం కేంద్ర పరిశీలనలో వున్నదని శ్రీ కుట్టా తెలిపారు. త్రిపుర, నేపా ప్రతినిధులు మంజూరయినట్టు ఆయన చెప్పారు.

అధ్యక్షతన లోక్‌సభలో మంత్రి వర్గ విస్తరణ జరిపేయోచనలేదని యు.పి. ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేత కృపలానీ బుధవారంప్రకటించినట్టు లక్నో వార్త

"మిజోహిల్స్ పరిస్థితి కొంతఆందోళనకరమే"

అయితే భద్రతా చర్యలను ప్రభుత్వం కట్టుదిట్టం చేస్తున్నట్టు శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, మే 12—

మిజో తిరుగుబాటుదారులు అడవులలో ప్రవేశిస్తున్నారని, త్వరలో రానున్న వర్షాకాలం అదనుగా వారు విధ్వంసచర్యలు జరపవచ్చునని అందువల్ల మిజో హిల్సు పరిస్థితిపట్ల ఆందోళన చెందడానికి ఆస్కారమున్నదని కేంద్ర హోం మంత్రి శ్రీ నందా నేడు లోకసభలో చెప్పారు.

అయితే ఏ పరిస్థితిని తట్టుకొనడానికైనా వీలుగా ప్రభుత్వం భద్రతా దళాలను పటిష్టం చేస్తున్నదన్నారు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి మిజో హిల్సు జిల్లాలోకి వెయ్యిమంది నాగవిద్రోహులు ప్రవేశించడంపై శ్రీ మధులిమాయే, మరి 20 మంది ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా ఒక ప్రకటన చేసిన తర్వాత ఒక ప్రశ్నకు శ్రీ నందా జవాబు యిస్తూ పై విధంగా అన్నారు.

పాకిస్తాన్ నుంచి వెయ్యిమంది నాగాలు మిజోహిల్స్ జిల్లాలో ప్రవేశించినట్టు వచ్చిన వార్తను ధృవపర్చడానికి ప్రభుత్వం వద్ద తగిన సమాచారం లేదని ఆయన అన్నాడు.

విజయవాడ, మే 12.విజయవాడలో నేటి సాయంత్రం అరగంటలకు దుర్గా అగ్రహారంలో గోరీలదొడ్డి ప్రక్కన శ్రీ వంబారి శ్రీధరరావుకు చెందిన ఒక రాటియాకుల ఇల్లుకు నిప్పంటుకొని దగ్ధమయింది. అగ్నిమాపకదళం వెంటనే వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చింది.

స్యూయార్కు కాటన్

స్యూయార్కు, మే 12 —

ఓపెనింగ్	22.40
క్లోజింగ్	22.40

పామర్రు మిలిటరీ ఆసుపత్రి ప్రభుత్వ ఆసుపత్రిగా మార్పు

పది పడకలు ఏర్పాటుకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు, మే 12—కృష్ణాజిల్లా గుడివాడ సమితిలో పెద్ద హాస్పటల్‌లో ఒకప్రైవేటు పామర్రు ఆసుపత్రిని ప్రభుత్వ ఆసుపత్రిగా మార్చుటకు నిర్ణయించారు. ఇప్పుడున్న భవనంలోనే ఆసుపత్రి పుంటుందని, ఈ భవనానికే అదనపు వసతులు కల్పిస్తారని తెలుస్తున్నది. ఇప్పుడున్న సివిల్ సర్జెంటు సర్జనుగాక యింకొక లేడీ డాక్టరును కూడ పోస్టుచేస్తారు. 10 పడకలు ఏర్పాటుచేసి, ఇతర స్టాఫ్ సౌకర్యాలు కూడ కల్పిస్తారని తెలుస్తున్నది. ఈరోజు డాక్టర్ శ్రీ వి. కామేశ్వరరావు, (డిప్యూటీ డైరెక్టర్ అఫ్ మెడికల్ సర్వీసెస్, హైదరాబాదు) (కృష్ణాజిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీ ఎం. పి. కర్మ ప్రభృతులు ఆసుపత్రిని పరిశీలించి ప్రస్తుత స్థితిగతులు తెలుసుకున్నారు. అభివృద్ధి పనులు సమర్థవంతగా సాగుతున్నట్టు కూడా వారు పెర్కొంటారు.

గత జనవరిలో దేశంలోనిలాల ఉత్పత్తి నూటికి ఏడు వంతులు తగ్గినట్టు ఢిల్లీ వార్త

విజయవాడ పౌరుల అప్రమత్తత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 13—విజయవాడలో అగ్నిప్రమాదాల నివారణకు, ఒక వేళ అగ్నిప్రమాదం సంభవిస్తే దాని వ్యాప్తి నిరోధానికి దోహదంచేసే సాధన సంపత్తి, మానవ ప్రయత్నం, ప్రజలలో అప్రమత్తత ఇప్పటికి లభించినప్పటికి, ప్రకృతి సహాయనిరాకరణ నిరాశకు కారణం అవుతున్నది.

తీవ్రవేగంతో నేటి ఉదయంనుంచి వడగాల్పులు, ఆకాశమంతా కావుడు కమ్మిన దృశ్యం, నెల్లాచారంతో అగ్నిప్రమాదాలు ప్రారంభం కావడం విజయవాడ పౌరులు సాగిస్తున్న "జీవన్మరణ" పోరాటంలో విపత్తులు కాలేక పోయారని అనిపిస్తున్నది.

నేటి ఉదయం జరిగిన అగ్ని ప్రమాదాలను వెంటనే అదుపులోకి తేవడం అగావాహంగా వున్నప్పటికి, గవర్నరుపేట, లబ్బీపేటలలో జరిగినసంఘటనలు అనేక అనుమానాలకు అస్కారం అయినవి. అదృశ్యహస్తాలు ఈ విధ్వంసానికి ఎంతోకొంత కారణమనే వాదనకు బలం చేకూర్చినవి.

గవర్నరుపేటలో మేడల మధ్యవున్న పాకలో అగ్ని ప్రమాదం జరిగినది. అయింటిలోపొయ్యిరాజేసినిలేదు. ఇంటిలో ఏడు సంవత్సరాల బాలిక మినహా లేదు. ఈ పరిస్థితిలో అగ్ని ప్రమాదం జరిగినది. ఏడేళ్ళ బాలిక చెప్పిన కథనం అనుమానాలకు తోహరం చేసినది. అజ్ఞాత వ్యక్తులు దున్నారనే పెద్దవారికుకు ఆధారంగా వున్నది.

ఆ బాలికను గురించి కట్టుకథ చెప్పలేదని ఎవరికైనా అనిపిస్తుంది. కనబడలేని బాలికలాగవుంది. ఈ సంఘటనను ఉన్నతాధికారులు సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. ఎన్నో కొత్త విషయాలు బహిర్గతం కావచ్చు.

కాని ఇప్పుడప్పుడే ఒక నిర్ణయానికి రావడం వివేకవంతమైన చర్యకాదు.

లబ్బీపేటలోని వ

ఏలూరు రైలుకట్టవద్ద తరచుగా మరణాలు

అవిహత్యలో, ఆత్మహత్యలో, ప్రమాదాలో తెలియక ప్రజల భీతాహం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఏలూరు, మే 13—

ఇక్కడి రామచంద్రరావుపేట రైల్వేగేటు ప్రక్కనే పవరుపేట రైల్‌స్టేషన్ ప్లాట్‌ఫారానికి యాభైగజాల దూరంలో రైలు పట్టాలకద్ద ఎవరో గుర్తుతెలియని వ్యక్తి అవయవాలు ఖండఖండాలై శరీరం మాంసం ముద్దగా పడివుండడం మొన్న తెల్లవారుఝామున అయిదున్నర గంటలకు కనుగొన్నారు.

ఉదయానికి మృతదేహం ఇంకాఅక్కడే పడివుంది. రైల్వే, పోలీసు శాఖలకు సంబంధించిన వారెవరు అక్కడలేరు. జనం మాత్రం మూగారు.

ఏలూరు మధ్యగా పోతున్న ఈ రైల్వేతట్టణంలో మొత్తం ఎనిమిది గేట్లు ఉన్నాయి. ప్రతి పావుగంటకు, అరగంటకు ఒకసారి మూసివేసి ఒక్కోసారి గంటలకొలది అలాగే ఉంచుకాడు. ఈ కారణంగా జనం, వాహనాలు రాకపోకల రద్దీ ఉద్రవంగా ఉంటుంది. వైకిళ్ళను కలకటాల నందుల నుంచి దాటి చేసుకు తీసుకుపోతారు. రైల్వేశాఖ కాని, మునిసిపాలిటీ కాని, ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్‌గాని ఈ రాకపోకల విషయంలో తగు ఏర్పాట్లు చేయడం కాని, శ్రద్ధచూపడంగాని జరగడంలేదని ప్రజలు అనుకొంటున్నారు.

పవరుపేట స్టేషన్‌కు అటు-ఇటు అరవై డెబ్బయ్ గజాల దూరంలో కిందపడి ప్రతి పదిహేను, ఇరవై రోజులకు ఎవరో ఒక అభాగ్యుడు దుర్మరణం చెందడం సర్వసాధారణమయింది. ఇలా దుర్మరణం చెందినవారి మృతదేహాలు అక్కడనుంచి తొలగించడానికి మూడు నాలుగు రోజులు కూడా పట్టకుండు. పట్టణం మధ్యలో వీధిత్వంగా వుండే ఈ శవాలను చూచి పిల్లలు, పెద్దలు భయవిహ్వలులై పోతున్నారు. ఇటీవల పవరుపేట స్టేషన్ ప్రక్కనే ఇలా మృతిచెందిన ఒక అభాగ్యుడి శవం చల్లాచెదురుగా పడివుండగా ఆ వసీ పానగల ఇద్దరు ముగ్గురుగృహస్థులు నాలుగు నాళ్ళు ఇళ్ళు బాధేసి పోయినవనుగతి బాలా మంది స్థానికులకు తెలుసు.

అసలు ఇంత తరచుగా ఇక్కడ జరుగుతున్న ఈ దుర్మరణాలన్నీ ప్రమాదవశాత్తు సంభవిస్తున్నవేనా? హత్యలా, ఆత్మహత్యలా? ఎందుకు జరుగుతున్నాయి? పట్టణం నడిబొడ్డున రైలుకట్టమీద ప్రతి పదిహేను, ఇరవై రోజులకు జరిగే ఈ భయంకర మరణాలు, తెల్లవారితే, ప్రొద్దుగ్రుంకితే ఎదురయే ఈ శవాలు ఏమిటి? ఎవరివి? అని పౌరులు ప్రశ్నించుకుంటున్నారు.

ఈ విషయమై తగుదర్యాప్తు, కట్టుదిట్టాలు జరగవలసి ఉన్నాయి. కడచిన ఏడాది-రెండేండ్ల మధ్యకాలంలో ఇలాటిహృదయ విదారక మరణాలు ఇదేచోట ఎన్ని సంభవించాయో లెక్కలుతీస్తే దీని అవశ్యకత బాగా బోధపడుతుంది.

అయితే, అందుకు పూనుకోవలసినది ప్రభుత్వమేనని భావిస్తున్నారు.

బందరు: సమితి అధ్యక్షుల ఇటీవల గూడూరులో ఈటుంబ నియంత్రణ శిబిరం నిర్వహించారు. 33 "వేసక్టమీ" ఆపరేషన్లు చేశారు.

కాళహస్తివద్ద వ్యాన్‌బోల్తా

ఇరువురి దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, మే 13—మొన్న ఇక్కడనుంచి తిరుపతి వెడుతున్న ఒక వ్యాన్ ఇనుకగుంట వద్ద బోల్తాపడినది. చంద్రశేఖరపిళ్లై (55) అతని సేవకుడు రామకృష్ణ (18) అనే ఇరువురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.

ప్రమాదంలో మరి ఏడుగురికి గాయాలు తగిలాయి. డ్రయివర్ శ్రీనివాసులు కొద్ది గాయాలతో మరణం తప్పించుకొన్నాడు.

కాళహస్తి అర్బన్ పోలీసువారు దర్యాప్తు చేసి, పల్లం పోలీసువారికి కేసు బదిలీచేశారు. సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శేషస్వామి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

షఫర్‌నగర్‌లో 50 మంది అరెస్టు

ఇటీవల జరిగిన దొమ్మి సందర్భంగా

నిజామాబాద్, మే 13—ఇటీవల షఫర్‌నగర్‌లో జరిగిన దొపిడీ సందర్భంగా బోదన్ పోలీసులు 30 మంది లారీడ్రైవర్లను 20 మంది ఎడ్లబండి వారిని అరెస్టుచేసి కేసు రిజిస్టరు చేశారు.

దుకాణాలను లూటీ చేశారనే ఆరోపణపై 37 మందిని అరెస్టుచేసి రు. 14 వేల ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కూడా కేసు రిజిస్టరు చేశారు.

బోదన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరును సస్పెన్షన్‌లో వుంచినట్టు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర యూత్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

విజయవాడ, మే 13—ఇటీవల ఇక్కడ రెండు రోజులపాటుజరిగిన రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గం, జనరల్ కౌన్సిల్ సమావేశాలలో ఆంధ్రప్రదేశ్‌లో స్వతంత్ర యూత్‌ఫోరం నిర్మాణంచేయడానికి అధ్యక్షులుగా శ్రీ వసుపులేటి కోటీశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా విన్నమనేని భూపతిరాయడును నియమించారు. ప్రదేశ్ స్వతంత్ర యూత్‌ఫోరం కన్వీనర్ రాష్ట్ర కిసాన్ సమ్మేళన్ మహాసభతో జరుపవలసి యుంచారు.

మచిలీపట్నం మునిసిపాలిటీ టెండరు నోటీసు

ఈ దిగువ పదహారుంచిన పనులకు సీలుచేసిన టెండర్లు మునిసిపాలిటీలో నమోదు కాబడిన కాంట్రాక్టర్లనుండి మాత్రమే స్వీకరింపబడును. టెండరు మొత్తమునకు సరిపడు సొల్వెన్సి సర్టిఫికెట్ దాఖలుచేసుకొని వారి రిజిస్ట్రేషనును బలపర్చుకోవలెను. టెండర్లు తి. 25-5-66 వ తేదీ 3.00 గం.ల వరకు ముసిసిపల్ ఆఫీసులో పెట్టబడితేగాని వారిపల్ల అనుమతి పొందినవారిచేగాని స్వీకరింపబడును. రాబడిన టెండర్లు అదేరోజు హాజరుగానున్న టెండరుదార్లు లేక వారిప్రతినిధుల సమక్షమున 3.30 గం.లకు తెరవబడును. ఏ కారణము లేకయే ఒకటిగానీ లేక మొత్తము టెండర్లను అంగీకరించుటకు లేక విరాకరించుటకు కార్యనిర్వాహక సంఘము వారికి అధికారము గలదు. టెండరు ఫారము ఒకటికి రూ. 2.04 ల చొప్పున చెల్లించి ఇంజనీరుగారి ఆఫీసునుండి 24-5-66 వ తేదీగాని లేక ముందుగా ఏ ఆఫీసు పనిచేయు వేళలలో పొందవలెను. ధరావతుసొమ్ము మునిసిపల్ బ్యాంకులో రొక్కముగా చెల్లించి రశీదును టెండరుతో జతపర్చవలెను. పై షరతులకు విరుద్ధముగా రాబడిన టెండర్లు నిరాకరించబడును. పనుల వివరములు మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసునుండి పొందవలెను.

వ. నెం.	పని వివరములు	అంచనా మొత్తము	ధరావతు మొత్తం	పనిపూర్తి చేయు కాలం
		రు.	రు.	
1.	1966-67 సం.నకు రోడ్లు పోషణకు కంకర వగైరాలు సరఫరా చేయుట.	8,295/-	415/-	2 నెలలు
2.	పట్టణములోని బహిరంగ కళాయిలకు మరమ్మతు చేయుట.	3,877/-	194/-	2 నెలలు
3.	కర్నల్ పి.కె. నాయుడు రోడ్డుకు తారు పోషణ చేయుట	6,105/-	305/-	2 నెలలు
4.	7 వ వార్డు తవ్వల్‌వెన్సి పందులు రాతి కట్టడపు మరుగుకాల్వ కట్టుట.	2 471/-	124/-	2 నెలలు
5.	వర్రెగూడెం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలకు మరమ్మతులు చేయుట 3 పనులు	4 335/-	221/-	2 నెలలు
6.	మాకర్లవారి పార్కులోని కాంటిన్‌ను సూపరింటెండెంటు గదులుగా మార్చుట	1.427/-	72/-	2 నెలలు
7.	మాకర్లవారి పార్కులో గ్రావెల్ రస్తాలు వేయుట.	471/-	24/-	1 నెల

(సం) డబ్ల్యు. వి. దేశపాండే,
సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు,

శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్

ఆంధ్రబ్యాంకి డైరెక్టర్ల బోర్డుకు తిరిగి ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మచిలీపట్నం, మే 13 — ఇక్కడ నిన్న సాయంత్రం జరిగిన ఆంధ్రబ్యాంకి 42వ వార్షిక సర్వసభ్య సమావేశంలో శ్రీయుతులు వై. మల్లికార్జున ప్రసాద్ కె. ఎల్. ఎన్. ప్రసాద్, ఆర్ సత్యనారాయణ మూర్తి, వి. కేణుగోపాలరావు బ్యాంకి డైరెక్టర్లుగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆంధ్ర బ్యాంకి చైర్మన్ శ్రీ కె. ఎన్. టి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆడిట్ చేయబడిన ఎక్కౌంట్లను సమావేశంలో ఆమోదించారు.

పరిహద్దు వివాద పరిష్కారానికి పటాస్కర పథకం

తెన్నేటి, వావిలాల హర్షం: సంఘాన్ని నెలకొల్పాలని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13— సర్వజనాంగీకారమైన కొన్ని సూత్రాల ఆధారంగా సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవాలని శ్రీ హెచ్. వి. పటాస్కర్‌చేసిన ప్రకటనపట్ల శాసనసభ్యులు శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, తెన్నేటి విశ్వనాథం హర్షం వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌కు కూడా మద్రాసు, హోసూరు, కోలార్, బళ్ళారి, బస్తర్, సిరోంచ్, జైపూర్, కొరాపుట్, పాతగడ్చిరోలీ జిల్లాలతో సరిహద్దులకు సంబంధించిన వివాదమున్నదని వీ శాసనాలు చేసిన పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

సరిహద్దు వివాద పరిష్కారం అనేది మొత్తం దేశాన్ని దృష్టిలోపెట్టుకొని చేయాలని శ్రీ పటాస్కర్‌చేసిన సూచనతో వీరు ఉభయులూ ఏకీభవించారు. అంతేగాక మైసూరు మహారాష్ట్రలు భావించినట్టుగా విడి పరిష్కారం మంచిదికాదని ఆయన అన్నారు.

దక్షిణాది రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదాలను పరిష్కరించడానికి ఒక సంఘాన్ని నెలకొల్పాలని వారు సూచించారు.

గుడుకల్ గ్రామంలో దొమ్మి: ఒకవి మరణం ముగ్గురికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13—కర్నూలు జిల్లా గుడుకల్ గ్రామంలో గత మంగళవారం నాడు బోయ నరవన్న అనే ఒక వ్యక్తి నాయకత్వాన 14 మంది కత్తులు, కటారులు పట్టుకొని అదే గ్రామానికి చెందిన బోయ రామన్న మరొక ముగ్గురు వ్యక్తులపై దాడి చేశారని ఇక్కడికి వచ్చిన పోలీసు సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. ఈ దాడికి కారణం ఈ ఉభయవర్గాల మధ్య పాతకక్షలేనని తెలుస్తున్నది.

వీరి కలుగుర్ని అనుమతిలో చేర్చారు. అనుమతిలో బోయ రామన్న మరణించాడు.

40 అసెంబ్లీ స్థానాలకు పోటీచేయాలని రాష్ట్ర యస్.యస్.పి. నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 — రాష్ట్ర సంయుక్త సోషలిస్ట్ పార్టీ పార్లమెంటరీ బోర్డు చైర్మన్ శ్రీ రావెం సోమయ్య ఒప్పుకొనిన పత్రికా ప్రకటనలో వచ్చే జనరల్ ఎన్నికలలో తమ పార్టీ 40 శాసనసభ నియోజక వర్గాలకు, ఏడు పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను నిలబెడుతుందని అన్నారు.

గత మంగళవారం ఇక్కడజరిగిన పార్లమెంటరీ బోర్డు సమావేశంలో వివిధ ప్రదేశాలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకునే విషయాలను గురించి సంప్రదించారు. వచ్చే జనరల్ ఎన్నికలకు విధులను వసూలు చేయాలని కూడా ఈ సమావేశం తీర్మానించింది.

భువనగిరిలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు

భువనగిరి, మే 13—తాలూకా జర్నలిస్ట్స్ యూనియన్ వార్షికోత్సవ సమావేశం ఎనిమిదవ తేదీన ఇక్కడ జరిగినది. తాలూకా జర్నలిస్ట్స్ యూనియన్‌ను ఇకపై భువనగిరి ప్రెస్‌క్లబ్‌గా మార్చారు. కలెక్టర్ ప్రతినెలా జిల్లాలోని పత్రికా విలేకరుల గోష్ఠిని ఏర్పాటుచేసి జిల్లా సమస్యలను వివరించి, తెలిపి జిల్లాలోని విలేకరులకు ఇన్ఫు ప్రయాణ సౌకర్యాలు కలిగించవలెనని కోరారు.

తమ క్లబ్‌కు వారు ఈకింది మూడుకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు: అధ్యక్షులు: శ్రీ గుండవరం సత్యనారాయణ కార్యదర్శులు: శ్రీ డి. పాపయ్య, కార్యదర్శి: శ్రీ కె. నరసింహులు, (ఆంధ్రజ్యోతి). కోశాధికారి: శ్రీ శివుని రామదాసు; మరి నలుగురు సభ్యులు.



హైదరాబాద్‌లో శ్రీ గోపాలకృష్ణ గోఖలే శతజయంత్యుత్సవానికి సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. జి రాజు అధ్యక్షత వహించారు. చిత్రంలో మొదటివారు న్యాయశాఖ మంత్రి శ్రీ పి వి. నరసింహారావు

కాంగ్రెస్‌వాదులలో పదవీ వ్యామోహం

కరీంనగర్‌లో శ్రీ సంజీవరెడ్డి నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కరీంనగరు, మే 13—

కాంగ్రెస్ కార్యకర్తలకు పదవీ వ్యామోహం ఎంతమాత్రం తగదని, అభిప్రాయభేదాలు ఉండడం సహజమయినప్పటికి వాటిని వ్యక్తిగత స్థాయిలోనికి దిగజారనివ్వకూడదని. పెంచకూడదని, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి ఉదయం ఇక్కడ జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఉద్బోధించారు

పదవులకోసం పోటీపడడం, పదవీ వ్యామోహం పెంచుకోవడం, సంస్థ శ్రేయస్సుకు చాలనష్టం కలిగిస్తుందని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

కాంగ్రెస్‌లో అభిప్రాయ భేదాలు వుండడం ఈ నాడు కొత్తకాదంటూ, అవి రాష్ట్ర కాంగ్రెస్‌లో నాలుగేళ్ళనాడు కూడా ఉన్నాయని అన్నారు.

అయితే దేశంలో ఇతర రాష్ట్రాలతో పోల్చుకొని చూచుకుంటే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఈ విషయంలో చాలా మెరుగని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకంటే కాంగ్రెస్‌లో ఐక్యత నెలకొల్పడంలో దక్షిణాది వారు ఎంతో మెరుగని, అందులో ఆంధ్రప్రదేశ్ మరీ మెరుగని ఆయన తెలియజేశారు.

ఉత్తరాది రాష్ట్రాలలో అభిప్రాయ భేదాలతో నిమిత్తులు చెరుగుతారు అని ఆయన పేర్కొన్నారు.

ఐకమత్యంతో వ్యవహరిస్తే కాంగ్రెస్‌ను ఎవరూ ఏమీ చెయ్యలేరు అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

"మీరందరు ఐకమత్యంతో మీ జిల్లా నుంచి పోటీచేయవలసిన కాంగ్రెసువారి పేర్లు నాకు ఇవ్వండి; అఖిలభారత రాష్ట్ర స్థాయిలోనేకాదు, కేంద్రంలో కూడా ఆమోద ముద్ర వేయించుకొన్నిచవ్వే బాధ్యత నాది" అని శ్రీ సంజీవరెడ్డి కార్యకర్తలకు హామీ ఇచ్చారు.

దేశంలో ఆహార పరిస్థితి, నాగార్జున సాగర్ త్వర నిర్మాణాదివ్యకర గురించి ప్రస్తావించి, "నాకు గేండ్ నాడే ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే ఈ విధంగా మనం అమెరికాను గంజికోసం నిచ్చమెత్తుకొనవలసిన స్థితి మనకు కలిగేది కాదు" అని శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

బొకారో ఉక్కు కర్మాగారంమీద అంతర్జాతీయ మొత్తం అర్చ చేసేవుదులు, ఆ ద్రవ్యాన్నంతా నాగార్జునసాగర్ త్వర నిర్మాణానికి వినియోగిస్తే చాలా బాగుండేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఈనాడు ప్రజలకు ఉక్కుకంటె అన్నం ముఖ్యం అని అన్నారు.

కాంగ్రెసు బలం పెంచుకోవాలన్నా ఎక్కువ ఓట్లు సంపాదించాలన్నా ఉదార్యాలు విశ్వదంపల్ల లాభంలేదు అన్నారు. ఉదార్యాలు వల్ల ఓట్లు వచ్చేటట్లయితే 1952 ఎన్నికలలో నెహ్రూగారి ఉదార్యాలు విన్న లక్షలాది ప్రజలు తప్పకుండా కాంగ్రెసుకే ఓటులు ఇచ్చివుండేవారని. కాని అప్పుడు అలా జరగలేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. కాంగ్రెసు బలం పెంచుకోవడానికి ముఖ్యముగా కాంగ్రెసు కార్యకర్తలందరూ గ్రామాలకు వెళ్ళి ప్రజాసమస్యలను అర్థంచేసుకొని పనిచేయాలని ఆయన హెచ్చరించారు.

ప్రదర్శనంలో శ్రీ జె. చొక్కారావు స్వాగతం చెబుతూ చాలా విషయాలలో వెనుకబడివున్న తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి అందరు కృషిచేయాలని, పోచంపాడు ప్రాజెక్టు పూర్తి చేయడంలో అందరు సహాయపడాలని కోరారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఇ. గోపాలరావు వందన సమర్పణ చేశారు.

శ్రీశైలక్షేత్రంలో శంకర మఠం

నిర్మాణానికి జగద్గురువుచే కమిటీ నియామకం

విజయవాడ, మే 13— పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో భక్తజనుల సౌకర్యార్థం జగద్గురు శంకరాచార్య శృంగేరి పీఠాధిపతి శ్రీ మదభినవ విద్యాతీర్థస్వామి శ్రీ శృంగేరి శంకర మఠ భవనం నిర్మించ సంకల్పించి శ్రీముఖంద్వారా ఈ కింది సభ్యులతో కమిటీని ఏర్పరచారు: అధ్యక్షులు: శ్రీ సోమరాజు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు: శ్రీ జె. సీతారామాంజనేయులు, శ్రీ ఏనపాసులు సీతారామయ్య. కార్యదర్శులు: శ్రీ బి. విశ్వనాథరావు, శ్రీ ముప్పా సుబ్రహ్మణ్యశాస్త్రి. కోశాధికారి: శ్రీ మాగంటి సూర్యనారాయణ.

సభ్యులు: శ్రీయుతులు మాగంటి రామకృష్ణయ్య, ధారా సత్యనారాయణ, ముప్పా సత్యనారాయణమూర్తి, వి. ఎల్. నరసింహారావు, పద్మిపురుసు వెంకటసుబ్బారావు, కొలివర వరాహనరసింహమూర్తి, కూరపాటి వెంకటత్యనారాయణ, కారుమంచి వెంకటేశ్వరరావు, పొలిశెట్టి సీతారామాంజనేయులు, సూరవనేని జనార్దనరావు, యెర్నేని రామకృష్ణబాబు, వి. వీన ఆర్. శర్మ, ఆర్. లక్ష్మణన్, వి. నరసింహయ్య, బాలసుబ్రహ్మణ్యం, పల్లెల శ్రీరామమూర్తి.

ఒకొక్క గది నిర్మాణానికి రెండు వేల రూపాయలు కాగలదని అంచనా వేశారు. ఈ మొత్తం విరాళం ఇచ్చే భక్తుల పేర్లతో గదులు నిర్మిస్తారు. విరాళాలు "శ్రీ మాగంటి సూర్యనారాయణ, కోశాధికారి బెజవాడ మోటారు స్టోర్సు, విజయవాడ-1" చిరునామాకు పంపవచ్చునని ప్రకటించారు.

శ్రీ శృంగేరి శ్రీశైల మఠ నిర్మాణ కమిటీ సమావేశం శ్రీ శృంగేరి పీఠాధిపతి సమక్షాన 15 వ తేదీ ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్‌లో యూనివర్సిటీ రోడ్డు పక్కగల శ్రీశృంగేరి శంకర మఠం వద్ద జరుగుతుంది. సభ్యులందరు హాజరుకావలెనని కార్యదర్శులు తెలియజేశారు.

భీమవరం

భీమవరం, మే 13— శ్రీ జూపూడి సూర్యనారాయణమూర్తి, శ్రీ దోసా ఆదినారాయణరావు భీమవరం పురపాలక సంఘానికి అల్డర్‌మెన్‌గా ఎన్నికయారు.

ఈ ఎన్నికలలో ఆరుగురు పోటీ చేశారు. 23 మంది కౌన్సిలర్లకు 26 గురు మాత్రమే హాజరయ్యారు. శ్రీ గ్రంధి వెంకటరావు ఏ ఒక్కటీటను వమోదు చేయలేదు, ఒక బ్యాలెట్ పేపర్ చెల్లనేరదని పకటించబడింది.

తుని మునిసిపాలిటీకి అల్డర్‌మన్ ఎన్నిక

తుని, మే 13—ఇక్కడి మునిసిపాలిటీకి "అల్డర్‌మన్‌గా" "రావు సాహెబ్" శ్రీ అవసరాల జగన్నాథరావు పంతులును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నిక శ్రీ వేంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది.

శ్రీ జగన్నాథరావు పంతులు వయస్సు 82 సంవత్సరాలు. డిప్యూటి కలెక్టర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. చాలా కాలంగా కోరేటివ్ సొసైటీ ప్రెసిడెంటుగా పనిచేశారు. దానిని అభివృద్ధిలోకి తెచ్చారు.

భీమవరం: సానిక అవతారమెహర్ బాబా సెంటరు వారి ఆధ్వర్యాన తాడేపల్లిగూడెంకు చెందిన శ్రీ బి. గోపాల భాస్కరరాజు బృందంవారు మొన్న రాత్రి రామకృష్ణ పదాతనంలో శ్రీ మెహర్‌బాబా జీవిత చరిత్రాను బుద్రకళగా గానంచేశారు.

సోషలిజం సాధనకు కార్మికోద్యమం

అపరమని బందరు సభలో శ్రీ జోశ్యభట్ల వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, మే 13— బందరులో ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ఉద్యోగుల సంఘం 22 వ వార్షిక మహాసభల సందర్భంగా లోకల్ టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేయబడిన ఒక బహిరంగ సభలో ఎ. పి. టి. యు. వి కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ ఉపన్యసించారు.

దరలను అదుపులోపెట్టడంలో ప్రభుత్వం విఫలత చెందిందని సోషలిజం ఆవశ్యకతను వివరిస్తున్నదని శ్రీ జోశ్యభట్ల ప్రభుత్వాని విమర్శించారు. ప్రణాళికలో పరిశ్రమలకు కేటాయించిన రు. 10 కోట్లలో రు. 3.5 కోట్లు ఖర్చుపెట్టి రివిస్టిక్ ఫోర్జుకంపెనీని తీసుకోవడానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సిద్ధపడుతున్నారని శ్రీ సత్యనారాయణ పేర్కొన్నారు.

భూసంస్కరణలను అమలులోపెట్టినట్లయితే ఆహార సమస్య నివారణ అవుతుందని ఆయన సూచించారు. సోషలిజం సాధించడానికై ప్రజలను సమైక్యపరుస్తు కార్మికోద్యమాన్ని పటిష్టవంతం చేయాలని ఉద్బోధించారు.

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ జి. వి. సుబ్బారావు శాస్త్రి అధ్యక్షత వహిస్తూ జాతీయ సమస్యలైన ఆహార పరిస్థితి, ధరల పెరుగుదల మొదలయిన విషయాలను పరిష్కరించడానికి సమైక్య కార్మికోద్యమ ఆవశ్యకతను వివరించారు.

డాక్టర్ కె. వెంకటరామశాస్త్రి, శ్రీయుతులు వి. వి. ఎస్. సోమయాజులు ఎన్. లక్ష్మీనారాయణ, ముత్యాలు, జి. శివరావు, వి. మృత్యుంజయరావు, డి. ఎస్ అప్పారావు, వి. వి. నాగేశ్వరరావు ప్రభృతులు సభలో ప్రసంగించారు.

శ్రీ చింతా పేరుకొండలు వందన సమర్పణ చేశారు.

అలంపురంలో జూదరుల అరెస్ట్

తాడేపల్లిగూడెం, మే 13— స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వాడ్రేవు రామచంద్రుడు, రూరల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. దేవిడ్ తోడ్పాటుతో అలంపురంలో దాడిచేసి 12 మంది జూదర్లను అరెస్ట్‌చేసి వారిని చిత్తు. 398 లు స్వాధీనంచేసుకొన్నారు.

తాడేపల్లిగూడెం పట్నంలో 36 మంది వాడీలను అరెస్ట్ చేశారు వీరికి బెంచి మేజిస్ట్రేట్ శ్రీ విఠాల నాగేశ్వరరావు ఒక్కొక్కరికి పది రూపాయలు జరిమానా విధించారు.

అమృతలూరు, మే 13— గుడూరు తిలా అమృతలూరు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయమందు త్రయాహ్నికంగా 14 నుంచి 16 వ తేదీ వరకు హనుమజ్జయంతి జరుగుతుంది. నిత్యాభిషేకములు, పురాణ కాలక్షేపం, వైజ్ఞానిక ప్రదర్శనలు వుంటాయి.

ఆకాశవాణి

ఆదివారం, మే 15
[శక 1888 వైశాఖ 25]

విజయవాడ
357.1 మీ (840 కిలో సై)
ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 7.45 సుప్రభాతసంగీత్, 8.30 బొమ్మరిల్లు, మ॥ 12.30 రాజా జగన్నాథ్ దేవవర్మ: వయోలిన్, 1.00 రంగవల్లి, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 6.35 "పెరటిలో పెన్నిధి"-రూపకం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష, 7.25 ముఖ్య ప్రకటనలు, 7.30 సరసవినోదిని - సమస్యాపూరణం, 7.45 చిత్రతరంగిణి, 8.30 రాజా జగన్నాథ్ దేవవర్మ: వయోలిన్, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఫోకస్, 9.30 దాసరి కృష్ణమూర్తి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జన గణమన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ
405.4 మీ (740 కిలో సై)
ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతశిక్షణ, 7.30 అమరవాణి, 7.45 లలితసంగీతం, మ॥ 1.00 రంగవల్లి, 1.40 చిత్రసీమ, 2.00 బృందగీతాలు, 2.20 బాలవినోదం, 3.00 "ప్రతిజ్ఞలు"- నాటిక, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 విజయవాడ వలె, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష, 7.25 ముఖ్య ప్రకటనలు, 7.30 సమస్యాపూరణం, 7.45 నేను సిగరెట్లు ఎందుకు మానాలి, 7.55 విరామ సంగీతం, 8.15 ఈ మావపాట, 8.20 నగరవాణి, 8.30 చిత్రసీమ, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.15 శ్యామ్ హౌస్సేన్: సారంగి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, నేటి భావన, జన గణమన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి
39.42 మీ (3855 కిలో సై)
ఉ॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 8.30 సంగీతామృతం, మ॥ 12.30 ఎస్. రాజమణ్యుమం, 1.00 హైదరాబాద్ ఎవలె, 2.10 గానసుధ, 2.20 హైదరాబాద్ ఎ వలె, సా॥ 5.30 హైదరాబాద్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 9.15 ఫోకస్, 9.30 కర్ణాటక సంగీత కచేరీ, 10.30 హైదరాబాద్ ఎ వలె, 10.35 వాతావరణ సూచన, నేటి భావన, జన గణమన: ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ
416.7 మీ (720 కిలో సై)
ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 7.00 సంగీతమంజరి, 7.30 చిత్రగానం 9.30 "త్యాగరాజ చరిత్రం"-సంగీతోపన్యాసం, 10.30 మధురగీతం, మ॥ 12.00 కీర్తనమాల, 1.00 వి. కె. శకుంతల, 1.40 చిత్రగానం, 3.00 చిత్రగానం, 4.30 సేలం కె. చెల్లం అయ్యంగార్, సా॥ 5.30 పునీత కాంబాక్ సుందరరాజన్: వీణ, 6.20 చిత్రగానం, 6.40 విరామసంగీతం, 7.00 మధుర గీతం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 పునీతాంబాక్ సుందరరాజన్: వీణ, 8.15 రేడియో న్యూస్‌రీల్, 8.30 శ్రోతలకోరికపాటలు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.30 చిత్రగానం, 11.00 శాస్త్రీయ సంగీతం, 11.30 హిందూస్థానీ సంగీతం, 11.55 ఆంగ్లంలో వార్తలు, 12.00 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి
211.3 మీ (1420 కిలో సై)
ఉ॥ 6.00 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 8.45 ఆటవిడుపు, మ॥ 2.00 "చంద్రగుప్త"-నాటిక, సా॥ 6.20 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, 6.41 టి. డి. జయలక్ష్మి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వాద్యసంగీతం, 7.31 గీతమాలిక, 8.00 మద్రాస్ ఎ వలె, 8.31 ఇతరప్రాంత సంగీతం, 8.45 విరామ సంగీతం, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఫోకస్, 9.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన: ప్రసార సమాప్తి.

విజయవాడలో ఉర్దూ సభ

విజయవాడ, మే 13— అఖిలాంధ్ర ఉ

కోడికాల్వ ఆనకట్ట నీటి రేట్లు ముసాయిదా నిబంధనలు - గెజెట్‌లో ప్రకటన

"ఆంధ్రజ్యోతి ప్రతినిధి" హైదరాబాద్, మే 13 —

తూర్పుగోదావరి జిల్లాలో కోడి కాల్వపైన ఆనకట్ట క్రింద వున్న భూములకు నీటి సరఫరా రేట్ల స్థిరీకరణకు ముసాయిదా నిబంధనలు గెజిట్‌లో ప్రకటించారు.

ఎవరికైనా అత్యంతరాలున్నచో వాటిని రెవిన్యూ కార్యదర్శికి మే నెల 19వ తేదీలోపుగా పంపుకోవాలి. తదుపరిరూల్స్ పరిశీలించబడతాయి.

ఆనకట్ట నుంచి నీటిని సరఫరాచేసిన పక్షంలో ఈ క్రింది మాదిరిగా నీటి పన్ను రూల్స్ ప్రకారం వసూలు చేయబడుతుంది.

మెట్ట భూములలో మొదటి మాగాణి పంటకు ఎకరానికి 15 రూపాయల చొప్పున వసూలు చేయబడుతుంది. మెట్ట భూములలో నీటి తల్లి సాగు చేసిన మెట్ట పంటకు ఎకరానికి రు. 10లు వసూలు చేస్తారు.

రెండవ పంటకు ఎకరానికి రు 50 చొప్పున వసూలు చేస్తారు.

మామూలుగా పంటను పండించడానికి అవసరమయిన వ్యవధికన్న ఎక్కువ కాలం వరకు నీరు త్రాగుటకు పక్షంలో రెండవ పంటకు మొదటి మాగాణి పంటకు నిర్ణయించి చార్జీల ప్రకారం వసూలు చేస్తారు.

అయితే ఆ పొలం మొత్తం నీరియాపై వసూలుచేసిన చార్జి ఎకరానికి రు 22.50 లకన్న మించకూడదు.

వరి పంట మాత్రమే మాగాణి పంటగా పరిగణించబడుతుంది. తక్కిన పంటలపై మెట్ట లేదా రెండవ పంటగా పరిగణించబడతాయి.

విజయవాడ గవర్నరుపేట సెంటరులో అన్నదాన సమాజంవద్ద అగ్నిప్రమాదం జరిగినప్పుడు ప్రజలు మంటలను ఆర్పుతున్న దృశ్యం

రాష్ట్రంలో పెక్కు అగ్నిప్రమాదాలు

నివాస గృహాలకు, ఆస్తిపాస్తులకు విశేషంగా నష్టం సంభవించినట్టు వార్తాపరంపర

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, మే 13— గత సంవత్సరం ఈ తాలూకాలో వర్షాభావంచే విపరీత క్షామం సంభవించినది. ప్రజలు త్రాగడానికి నీరు సమీపం నోచుకోని దుస్థితిలో ఇప్పటికన్నుడే నాలుగు అయిదు గ్రామాలలో అగ్నిప్రమాదాలు సంభవించాయి.

ఈ అగ్నిప్రమాదాలలో ఎన్నడు సంభవించని విధంగా మనుషులు, పశువులు, గొర్రెలు, కోళ్లు సజీవంగా దహనమయాయి.

గొట్టిపడియలో ఎనిమిదవ తేదీ రాత్రి జరిగిన అగ్నిప్రమాదం విషయం "ఆంధ్రజ్యోతి"పాఠకులకు విదితమే. ఈప్రమాదంలో ఇరుపురు పుత్రులను కోల్పోయిన తండ్రి నిర్జీవిత్తో బావిలోకి దూకి మరణించాడు.

అధికారులు, ప్రజానాయకులు ఈ గ్రామానికి తగు సహాయం అందించే ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇక్కడికి 20 మైళ్ళ దూరాన వున్న దూపాడులో మొన్న ఆరు ఇండ్లు బూడిదపాలయాయి.

పదవ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ఇక్కడకు 20 మైళ్ళ దూరానవున్న గురిజెపల్లిలో 40 ఇండ్లు దగ్ధమయాయి. సుమారుగా ఆస్తినష్టం రు. 60 వేలు ఉంటుంది.

కొత్తపల్లిలో 250 ఎరువుల బస్తాల దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నూజివీడు, మే 13—ఇక్కడకు సుమారు పది మైళ్ళ దూరాన ఉన్న కొత్తపల్లిలో పదవ తేదీ మధ్యాహ్నం అగ్నిప్రమాద సంభవించి రెండు పెంకుటిళ్ళు, 13 పాకలు, పది పశువుల శాలలు, ఆరు గడ్డి వాములు, 875 ధాన్యం బస్తాలు, 50 వేరుశనగ బస్తాలు, పది బస్తాల అవరాలు, 250 ఎరువుల బస్తాలు, సగదు రు. 2,500లు, ఇతర సామానులు పరుశురామప్రీతి అయినవి.

పైర్ ఆఫీసరు శ్రీ సూర్యనారాయణ తన బృందంతో హుటాహుటి వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చారు.

రెడ్డిపాలెంలో 80 ఇండ్లు దగ్ధం

రు 80 వేల ఆస్తి నష్టం

వేటపాలెం, మే 13—గుంటూరు జిల్లా వేటపాలెం పంచాయతీ సమితి ప్రాంతం రెడ్డిపాలెంలో మొన్న అగ్నిప్రమాదం సంభవించి 80 ఇండ్లు పరశురామప్రీతయాయి. సుమారు రు 80వేల మేరకు ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేశారు.

ఈ గ్రామవాసులు కూరగాయలు పెంచి జీవితం కొట్టి జీవనం గడిపేవారు.

సంఘటన తెలియగానే సమితి అధ్యక్షులు శ్రీ కొండా రామస్వామిరెడ్డి, శ్రీ అడుసుమల్ల శ్రీనివాసరావు పంతులు, శ్రీ వలగాని వెంకయ్య, వి.డి.ఓ. తదితర ప్రముఖులు హుటాహుటిగ అక్కడకు వెళ్ళి బాధితులను పరామర్శించారు.

శ్రీ రామస్వామిరెడ్డి విరివిగా విరాళాలు పోగుచేసి బాధితులకు సహాయపడడానికి కృషి చేస్తున్నారు.

పార్వతీపురంలో 660 గృహాలు దగ్ధం

పది పశువుల మరణం

పార్వతీపురం, మే 13— శ్రీకాకుళం జిల్లా పార్వతీపురంలో 11 వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో 660పూరిళ్ళు, పదిపెంకటిళ్లు పరశురామ ప్రీతి అయాయి.

కొంపాగోడూ కోల్పోయిన నిర్వాసితులు ఆక్రందనతో, శ్మశానాన్ని మరపించే దృశ్యాలతో వూరు నానాబీభత్సంగా వున్నది ప్రజలు భయవిహ్వలురయారు.

ప్రమాదంలో పది పశువులు దుర్మరణం చెందాయి.

అస్తి నష్టం సుమారు మూడు మూడు లక్షల రూపాయల మేరకు వుంటుందని అంచనా వేశారు.

పార్వతీపురం మునిసిపల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీ టి. రామమూర్తి, ఇతర ప్రజాసేవకులు, అధికార, అనధికార ప్రముఖులు శక్తివంచనలేకుండా ఆదుకోవడానికి అడుగులు అడుగుకొంటున్నారు.

యిప్పనపాడు హరిజనవాడలో 60 ఇండ్లు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేశ్వరం, మే 13 — తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా యిప్పనపాడుకు చెందిన హరిజనవాడలో పదవ తేదీ సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించి 60 ఇండ్లు పరశురామప్రీతి అయాయి.

హరిజనులంతా వ్యవసాయ కార్మికులే అవడంచేత దాళ్వా పంట మామూలు కారణంగా పొలాలలో వున్నారు. కట్టుబట్టలతో మాత్రమే వారు మిగిలారు.

అస్తి నష్టం సుమారు లక్ష రూపాయల మేరకు వుంటుందని అంచనా వేస్తున్నారు.

అగ్నిబాధితులకు యిప్పనపాడు శెట్టిబలిజ సంఘంవారు అన్నదానం చేస్తున్నారు.

రాచూరులో ఘోర అగ్నిప్రమాదం

45 యిళ్లు పరశురామప్రీతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, మే 13—ఇక్కడకు సమీపంలో వున్న రాచూరులో ఈ నెల 11వ తేదీన సంభవించిన దారుణ అగ్ని ప్రమాదంలో 45 పూరిఇండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

అగ్నికి ఆహుతయిన వాటిలో కొన్ని గడ్డి వాములు కూడా వున్నాయి.

ఇదే రోజున ఏలూరు, యండగండి, పావరం, పేల్పూరు ఇంకా తదితర గ్రామాలలో కూడా అగ్నిప్రమాదాలు సంభవించినట్టు వార్తలు అందాయి.

మూడు జిల్లాలలో అగ్నిప్రమాదాలు: ఆయిదుగురి మృతి

హైదరాబాద్, మే12— గత కొంతకాలంగా గుంటూరు, చిత్తూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో సంభవించిన అగ్నిప్రమాదాలలో ఆయిదుగురు మరణించారు.

గుంటూరు జిల్లాలో సహాయక చర్యలు

గుంటూరు జిల్లాలో అగ్నిప్రమాదాలవల్ల నష్టపడినవారికి తిండి, వస్త్రాలను సమకూర్చడానికై గుంటూరుజిల్లా కలెక్టరు ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కదానికి 50 రూపాయల చొప్పున సహాయం అందజేయబడుతున్నది.

ఫిరాపురం, తుపిలలో పశువుల సంతల నిషేధం

హైదరాబాద్, మే 13— తూర్పుగోదావరి జిల్లా ద్వారపూడి, తుని, పిఠాపురంలలో పశువుల సంతలను, పశు ప్రదర్శనలను ఒక నెల రోజుల రాష్ట్రప్రభుత్వం నిషేధించింది.

కంచికచర్ల వద్ద చెట్టుకు లారీ ఢీ

ముగ్గురు మరణం: నలుగురికి తీవ్రగాయాలు

విజయవాడ, మే 13 — నిన్న తెల్లవారుజామున ఇక్కడికి 20 మైళ్ళ దూరాన ఉన్న కంచికచర్ల వద్ద ఒక లారీ చెట్టుకు ఢీకొన్న ఫలితంగా అక్కడికక్కడే ముగ్గురు వ్యక్తులు మరణించారు మరి నలుగురికి గాయాలు తగిలాయి.

ఈ లారీ ప్రమాదానికి కారణం క్లీనర్ నడపడమేనని తెలుస్తున్నది.

చనిపోయిన వారిని బయటికి తీయడానికి కూడా వీలులేని పరిస్థితిలో వారు లారీఫ్రంట్ సీట్‌లో ఇరుక్కుపోయారు. వారిని లాగితీయ వలసివచ్చింది. డ్రైవరికు గాయాలు తగిలినా, ప్రాణభయం లేదని తెలుస్తున్నది. చనిపోయిన వారిలో కూలి పనికు బ్రతికే ఒక వ్యక్తి ఉన్నాడు. అతడు ఒక దిక్కులేని కుర్రవాణ్ణి పెంచుకుంటున్నాడు. ఆ కుర్రవాడితో సహా అతడు ఈ లారీలో ప్రయాణంచేస్తూ మృత్యువాతపడ్డాడు. కుర్రవానికి మాత్రం ఎక్కడ గాయాలు తగలలేదు.

చనిపోయిన వారిని నందిగామ ఆసుపత్రికి శవ పరీక్ష నిమిత్తం పంపారు.

యుగోస్లావ్ రాయబారి డాక్టర్ ఉవానిక్ మే 12వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో సమావేశం జరిపినట్టు న్యూఢిల్లీ వార్త

రాజమండ్రిలో గూడ్సురైలుకు అగ్నిప్రమాదం

రు 15 వేల విలువగల ధాన్యం దగ్ధం

రాజమండ్రి, మే 13— గూడ్సురైలుకు కలపబడివున్న ఒక ఓపెన్ వాగెనుకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని రు 15 వేలు విలువచేసే ధాన్యం బుగ్గిపాలాయింది నిన్న ఉదయం కొవ్వూరు రైలు స్టేషన్ నుంచి గోదావరి స్టేషన్ దిశగా రైలు వెళుతున్న సమయంలో కొవ్వూరు రైల్వే అధికారులు మంటలను గుర్తించి గోదావరిస్టేషన్ అధికారులకు ఫోన్ ద్వారా తెలియచేశారు. వెంటనే రైలును గోదావరి స్టేషన్‌లో ఆపి రైల్వే సిబ్బంది తదితరులు మంటలను ఆర్పివేశారు.

తంతి, తపాల జట్టుపై హైదరాబాద్ గెలుపు

దక్షిణ మండలం రెండవ జాతీయ వాలీబాల్ పోటీ ఫలితాలు

మద్రాసు, మే 13 —దక్షిణ మండలం రెండవ జాతీయ వాలీబాల్ లీగ్ చాంపియన్‌షిప్ పోటీ నిన్న ఇక్కడ మెరీనా గ్రౌండ్సులో ప్రారంభమయినాయి.

ప్రథమంగా జరిగిన మ్యాచ్‌లో తంతి, తపాలా శాఖ జట్టుపై హైదరాబాద్ జట్టు విజయం పొందింది.

మైసూరు, ఆంధ్రజట్టును 15.4, 15.4 స్కోరులో ఓడించింది.

మద్రాసు జట్టు కేరళ జట్టుపై 8-15 12-15, 14-16 స్కోరుతో ఓటమి పొందింది.

కాళహస్తిలో చదరంగం పోటీలు

కాళహస్తి, మే13— చిత్తూరు జిల్లా కాళహస్తి తాలూకా స్థాయిలో ఇక్కడి రిక్రియేషన్ క్లబ్బు తరపున చదరంగం పోటీలు జరిగాయి. శ్రీ ఎస్. వరదరాజారావు పోటీలను ప్రారంభించారు. బహుమతిప్రదానోత్సవానికి చైర్మన్ శ్రీ పి. ఆర్. మాధవరావు అధ్యక్షత వహించారు. క్లబ్బు ప్రెసిడెంట్ శ్రీ పి. రామమూర్తిరావు అభ్యాసకులకు స్వాగతంపలికారు. శ్రీ ఎం. రామకృష్ణారెడ్డి, శ్రీ డి. రాయల్, కుమారి డాక్టర్ సుహాసిని ఉపన్యసించారు. డాక్టర్ టి. వి. సూర్యప్రకాశానికి మొదటి బహుమతి, శ్రీ ఎన్. వసంతశ్రీనివాసులకు రెండవ బహుమతి లభించాయి. కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. చెంగయ్య క్లబ్ నివేదిక చదివారు. వచ్చే సంవత్సరం జిల్లా స్థాయిలో పోటీలు జరుపు తీర్మానించారు.

తణుకులో ఆలిండియా బాస్కెట్ బాల్ టోర్నమెంట్లు

తణుకు, మే 13 — శ్రీ నిడదవోలు వెంకటరామయ్య మెమోరియల్ ఆలిండియా బాస్కెట్‌బాల్ టోర్నమెంట్లు పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో ఆంధ్ర అమెచ్యూర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ మూడవ తేదీనుంచి అయిదవ తేదీ వరకు నిర్వహిస్తారు.

ఎంట్రీలు ఈ నెల 25 వ తేదీతో ముగుస్తాయి. ఎంట్రీఫారంలు, ఇతర వివరాలు ఈ కింది చిరునామానుంచి పొందవచ్చును. శ్రీ వి. వి. రామశర్మ, సంయుక్త కార్యదర్శి, C/o పేషనల్ మెడికల్ స్టోర్స్ తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా.

క్రీడాభిరామం

సయత్ నాగ్‌జీ మెమోరియల్ ఫుట్‌బాల్ ట్రోఫీ

తిరిగి ఇ. ఎమ్. ఇ. జట్టుకు కైవసం

కాలికట్, మే 13 — ఇ.ఎమ్.ఇ. సెంటర్ సికిందరాబాద్ జట్టుకు, లీడర్స్‌క్లబ్ జలంధర్ జట్టుకుమధ్య, ఇక్కడ జరిగిన సయత్‌నాగ్‌జీ అమర్సీ మెమోరియల్ ట్రోఫీ ఫుట్‌బాల్ పైనల్స్ లో సికిందరాబాద్ జట్టు 3-2 స్కోరుతో గెలుపొందింది.

ఈ విజయంతో సయత్‌నాగ్‌జీ అమర్సీ మెమోరియల్ ట్రోఫీని సికిందరాబాద్ జట్టు తిరిగి గెలుచుకున్నది.

ఆట సగంజరిగే సరికి ఇ. ఎమ్. ఇ జట్టు 1-0 స్కోరుతో ఆధిక్యత వహించింది. ఇ. ఎమ్. ఇ. జట్టు చేసిన మొదటి గోలును ఇన్-సైడ్‌రైట్ ఎలియం ఆట ప్రారంభమయిన 17 వ నిమిషంలో స్కోరుచేశారు

ఇరుజట్టులమధ్య ఆటనివరవరకు మంచి ఉత్సాహంగా జరిగింది. ఈ మ్యాచ్ చూడడానికి వచ్చిన ప్రేక్షకులతో, స్టేడియం గ్రౌండ్స్ క్రిక్కిరిసి పోయింది.

నిన్నజరిగిన ఆటలో ఇ. ఎమ్. ఇ జట్టు ప్రదర్శించిన క్రీడా కౌశలానికి ప్రేక్షకులు అచ్చెరువందారు. ఇ. ఎమ్. ఇ. జట్టులోని రైట్-ఎక్స్‌ట్రీం జయరామన్ ఆటలో బాగా రాణించాడు. అతని దాటికి జలంధరి జట్టు తాళలేకపోయింది.

తుదకు 2-2 స్కోరుతో విజయం సికిందరాబాదు జట్టుకు దక్కింది.

బహుమతి ప్రదానోత్సవానికి అఖిలభారత లాన్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంటు కల్నల్ గోదావర్మరాజా అధ్యక్షత వహించి బహుమతులను పంచిపెట్టారు.

ఈ టోర్నమెంటు వల్ల మొత్తం 70 వేల రూపాయల లాభం వచ్చింది ఈ ధనాన్ని స్టేడియం నిర్మాణ సమిత్తం ఉపయోగిస్తారు.

ఇ. ఎమ్. ఇ. జట్టులోని జయరామ్‌కు స్వర్ణపతకంతోనూ సహా పెక్కు ప్రత్యేక బహుమతులను ఇచ్చారు.

పోటీలో పాల్గొన్న రెండు జట్టులు:

ఇ. ఎమ్ ఇ సెంటర్: చెరియన్, విన్సెంట్ పాల్, చతుర్వేది, కైఉద్దీన్, సుబంతాన్ హుస్సేన్, దొరైసింగం, శ్రీనివాసన్, విలియం జీసహయోగ్ ఫ్రాన్సిస్, జయరాం,

లీడర్స్‌క్లబ్: పి. ఎల్ జర్తి. ఎన్. ఎస్. షి గుర్మాయిల్ సింగ్, తారాసింగ్, పి ఎల్. రిజాజయా, బ్రహ్మప్రకాష్, ఎన్. ఎస్. మహోజా ఇందర్‌సింగ్, పియారాసింగ్ జయకిషన్.

హాకీ మ్యాచ్‌లో జింఖానాపై హిందుస్తాన్ షిప్‌యార్డ్ గెలుపు

విశాఖపట్నం, మే 13—స్థానిక పోర్టు గ్రౌండ్సులో నిన్న ఇదమూ జరిగిన హాకీ లీగ్ మ్యాచ్‌లో విశాఖపట్నం పోర్టు జింఖానా క్లబ్ జట్టు, హిందుస్తాన్ షిప్‌యార్డ్ జట్టుపై 2-0 స్కోరుతో విజయాన్ని సాధించింది.

పోర్టు జింఖానా క్లబ్ అధ్వర్యాన ఈ లీగ్‌పోటీలు నిర్వహింపబడుతున్నాయి.

జింఖానా క్లబ్ పక్షంలోని బోతిక్, మూర్తిలు విజయానికి కారణమయిన రెండు గోలు జట్టును స్కోరుచేశారు.



ఉన్నతాధికారినిరశనదీక్ష

హైదరాబాద్, మే 13— ఒక సహకార సంస్థలో సాధారణ ఇన్‌స్పెక్టరుగా ఉన్న వ్యక్తిపై చర్యతీసుకొనవలసిందని కోరుతూ అదే సంస్థ మేనేజింగ్ డైరెక్టరు నిరాహార దీక్ష పూనిన ఉదంతమొకటి మొన్న ఇక్కడ అధికారవర్గాలలో తెలియవచ్చింది.

మెదక్‌జిల్లా నారాయణ్‌ఖేడ్ సహకార భూమి తనఖాబ్యాంకులో ఇన్‌స్పెక్టర్ పని చేస్తున్న వ్యక్తి ఒకరు అనీతి పడుడని, అతనిపై చర్యగైకొనాలని కోరుతూ అదే బ్యాంకు పద్దుడు, మేనేజింగ్ డైరెక్టర్, అయిన శ్రీ నాగచెట్టి నిన్న మధ్యాహ్నం నుంచి నిరాహారదీక్ష పూనాడు.

సహకారశాఖ అధికారులు కొందరు హైదరాబాద్‌నుంచి నారాయణఖేడ్ వెళ్ళినట్టు తెలుస్తున్నది.

ఆంధ్ర యూనివర్సిటీ

ఫైనల్ ఎం. బి. బి. ఎస. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 13— 1966 ఏప్రిల్, మే మాసాలలో జరిగిన ఫైనల్ ఎం. బి. బి. ఎస. పరీక్షల దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

పార్ట్-I-ఎ. పి. హెచ్ ఇ. ఎన్ టి. వ్యాధులు

743 44 46 నుంచి 56 61 నుంచి 66 [illegible] 77 79 నుంచి 87 89 నుంచి 96 [illegible] నుంచి 11 15 నుంచి 19 22 [illegible] 72 73 93 99 1900 నుంచి 11 15 [illegible] 18 20 21 23 24 35 39 40 42 46 78 2005 నుంచి 19 21 22 25 నుంచి 44 48 48 59 61 62 64 67 68 70 71 73 75 2 26-ఎ 27 30 2130-ఏ

పార్ట్ II

ఫస్ట్ క్లాస్: 1827 29 35 60 2087 88 2118

సెకండ్ క్లాస్: 1800 02 05 15 18 26 31 32 34 36 37 41 42 44 45 46 47 49 50 52 53 54 56 57 58 61 64 65 1950 53 55 56 63 64 65 67 70 72 2077 78 79 81 నుంచి 86 89 91 93 నుంచి 96 98 99 2100 01 02 03 05 నుంచి 11 13 నుంచి 17 19 20 21 23 నుంచి 25

ప్రివెంటివ్-సోషల్ మెడిసిన్: 1796 99 1803 04 06 నుంచి 12 14 19 23 24 38 39 40 48 51 55 59 63 66 69 74 75 1927 30 34 35 37 39 40 48 51 57 58 62 66 95 96 2051 52 57 58 59 61 62 63 66 67 68 69 71 నుంచి 75 80 90 92

మెడిసిన్: 1808 16 17 19 22 24 25 28 48 59 62 67 68 81 82 88 89 90 1928 31 40 48 49 52 54 57 58 60 66 71 78 80 82-97 98 2056 62 80 2112 29 36 37 41 42

సర్జరీ: 1799, 1806, 08, 23, 28, 30 33, 35, 39, 40, 48, 55, 62, 63, 67, 69, [illegible] 77 79, 81, 84, 87, 92, 93 94, 95, 1940, 49, 52, 62, 66, 74, 76, 82, 90 92, 2000, 01, 02, 03, 04, 51, 58, 61, 80, 90, 92, 97, 2112, 22, 26-ఎ 30, 30-ఎ, 33, 43, 44, 46.

ఆబ్స్టెట్రిక్స్-గైనకాలజీ: 1796, 1803, 04, 06, 17, 19, 22, 23, 24, 25, 28, 30, 35, 40, 55, 63, 66 67, 68, 77, 80, 84, 86, 96, 97, 1926, 27, 28, 31, 33, 39, 48, 49, 51, 52, 57, 58, 62, 78, 79, 80, 81, 91, 93, 2052, 65, 71, 74, 75, 90, 2112, 26, 30, 31, 47, 48, 49, 50.

ఈ దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థుల పరిశీలను తర్వాత ప్రకటిస్తారు:

1801, 43, 1939, 94, 2070, 2104, 35, 40.

యిప్పనపాడు హరిజనవాడలో 60 ఇండ్లు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేశ్వరం, మే13 — తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా యిప్పనపాడుకు చెందిన హరిజనవాడలో పదవ తేదీ సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించి 60 ఇండ్లు పరశురామప్రీతి అయాయి.

హరిజనులంతా వ్యవసాయ కార్మికులే అవడంచేత దాళ్వా పంట మామూలు కారణంగా పొలాలలో వున్నారు. కట్టుబట్టలతో మాత్రమే వారు మిగిలారు.

అస్తి నష్టం సుమారు లక్ష రూపాయల మేరకు వుంటుందని అంచనా వేస్తున్నారు.

అగ్నిబాధితులకు యిప్పనపాడు శెట్టిబలిజ సంఘంవారు అన్నదానం చేస్తున్నారు.

ధరలు

విజయవాడ, మే 13—

ధాన్యం ధరలు

అక్కులు 75 కిగ్రా	29.25
సంబర్లు (క్వింటా)	35.25

బియ్యం ధరలు

సంబర్లు (క్వింటా) 100 కిగ్రా	76.02
అక్కులు	63.45

బులియన్ మార్కెట్

నెండి 1 కిలోగ్రాము	350.0[illegible]
,, 10 గ్రాములు	3.55

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	275.00
పాతవి	320.00
పాలకొల్లులో కొత్తవి	260.00
పాతవి	300.00
అమలాపురం పాతవి	300.00
కొత్తవి	250.00

అపరాలు

కందులు 100 కిగ్రా	77.00
మినుములు కొత్తవి	82.50
పెసలు కొత్తవి	91.00
పెసలు పాతవి	91.00
శనగలు	120.00
వేరుశనగగింజ	147.82
వేరుశనగనూనె	459.40
వేరుశనగపప్పు	202.50

మద్రాసు మార్కెట్.

ఓపెనింగ్

మద్రాస్, మే 13—

వేరుశనగనూనె	445.00
ఆముదం నూనె	815.00
వేరుశనగపిండి	48.00
వేరుశనగపప్పు	162.00

యిపుడు ప్రదర్శింపబడుచున్న అన్ని థియేటర్లలోనూ వెండితెర నవల దొరకును. వెల 100 పైసలు మాత్రమే.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printer Ltd., Vijayawada-2. Editor: Naria Venkateswara Rao